కేఎస్ఆర్ఎం కళాశాల అధ్యాపకునికి పీహెచ్‌డీ ప్రధానం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర శివారులోని కెఎస్ఆర్ఎం ఇంజ నీరింగ్ కళాశాల లో హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగంలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న డి.మల్లికార్జున రెడ్డికి సన్ రైజ్ విశ్వవిద్యాలయం అల్వార్ (రాజస్థాన్) వారు పీహెచ్‌డీ డిగ్రీ పట్టాను ప్రధానం చేశారని కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ వివిఎస్ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్ రైజ్ విశ్వవిద్యాల యంలో ఫిజిక్స్ విభాగంలో ఆచార్యులుగా పనిచేస్తున్న డాక్టర్ అనిల్ కుమార్ పర్యవేక్షణలో A Comparative study of electromagnetic interference analysis with New migration methods in A single phase photovoltaic later facing network అనే అంశంపై పరిశోధన చేయడం వలన సన్ రైజ్ విశ్వవిద్యాలయం పీహెచ్‌డీ పట్టాను ప్రధానం చేశారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పలు సెమి నార్స్, వర్క్ షాప్స్, కాన్ఫరెన్స్‌లలో పరిశోధన పత్రాలను సమర్పించారు. ఈ పిహెచ్‌డీ డిగ్రీ పట్టాను పొందడం పట్ల కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) ప్రధాన ఆచార్యులు డాక్టర్ వివిఎస్ మూర్తి, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి. ప్రేమ్ కుమార్, హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగాధిపతులు డాక్టర్ ఐ.శ్రీవాణి, సహచర కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పీహెచ్‌డీ పొందిన వారిని అభినందించారు.

6న కలెక్టరేట్ వద్ద నిరుద్యోగుల ధర్నా : ఏఐవైఎఫ్

విశాలాంధ్ర-కడప రూరల్ : రాష్ట్రంలో వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నీ వెంటనే భర్తీ చేయాలని ఈనెల 6న రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ వద్ద ధర్నా చేపడుతున్నట్లు అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి. దస్తగిరి, వి.గంగా సురేష్ లు తెలిపారు. సోమవారం రారా గ్రంథాలయంలో ధర్నా సంబంధించి గోడపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి రాగానే ఖాళీగా ఉన్న 2,30,000 ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పిన జగన్‌మోహన్ రెడ్డి ఈ నాలుగేళ్లలో ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేశారో తెల్ల కాగితంపై రాసి ఇవ్వాలన్నారు. ఉద్యోగాలు భర్తీ చేయకపోగా నిరుద్యోగులకు అన్యాయం చేసే విధంగా పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంచారు అన్నారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 1, 2, 4తో పాటు వివిధ శాఖలలోని ఖాళీలు, పశుసంవర్ధక శాఖలోని యానిమల్ హస్బండ్రీ అసిస్టెంట్ ఉద్యోగాలను, మెగా డీఎస్సీ ద్వారా 55 వేల ఉపాధ్యాయ పోస్టులు, గ్రామ వార్డు సచివాలయంలోని 20 వేల ఉద్యోగాలు, జూనియర్ డిగ్రీ పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ విశ్వవిద్యాలయంలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, వయోపరిమితి 45 సంవత్సరాలకు పెంచాలని ఏపీపీఎస్సీ ఇతర ఉద్యోగ నియామక పరీక్షలు అన్నీ తెలుగును ప్రామాణికం చేసుకుని ప్రశ్నపత్రం తయారు చేయాలన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నీ భర్తీ చేయాలని ఈనెల 6న ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ధర్నా చేపడుతున్నామని వారు తెలిపారు. నిరుద్యోగ యువత కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వలరాజు, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి జె.దేవా రాహుల్, నగర సమన్వయకర్త ఎస్‌కే మైనుద్దీన్, నాయకులు అలి పీర, కృష్ణా పాల్గొన్నారు.

చదువులో మెళకువలు సాధించాలి

విశాలాంధ్ర-పులివెందుల: చదువులో మెళకువలు సాధించాలని జెఎన్‌టియు వైస్ ప్రిన్సిపల్ రమణారెడ్డి అన్నారు. స్థానిక జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం డైరెక్టరీ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారు నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో పాటు చదువులపై కూడా విద్యార్థులు శ్రద్ద వహించేలా ఉపాధ్యాయులు చొరవ చూపాలన్నారు. సీఎస్ఈ హెచ్‌ఓడీ డాక్టర్ సరిత మాట్లాడుతూ పరిశోధనలకు ఉపయోగపడే విధంగా ఉపాధ్యాయులు బోధనా పద్దతులు కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు పాఠశాల నుంచే శక్తి సామర్థ్యాలను పెంపొందించుకుని మంచి పరిశోధకులలుగా ఎదిగేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మురళీ, డాక్టర్ రాధాకృష్ణ, ఎమ్ఈఓ వీరారెడ్డి, డీఎస్ఓ జాలపతి, రామానాయుడు, రామాంజనేయరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, లక్ష్మినారాయణ, నాగశేషుడు, మహేంద్రారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

5న అన్న క్యాంటీన్ ప్రారంభం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఈనెల 5వ తేదిన సీఎం సురేష్‌నాయుడు ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ ప్రారంభిస్తున్నట్లు కడప పార్లమెంట్ అధ్యక్షులు లింగారెడ్డి పేర్కొన్నారు. స్థానిక పీఎస్ఆర్ ఫంక్షన్ హాలులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో లింగారెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజికవర్గంలో పేదల కడుపు నింపడానికి సురేష్ నాయుడు ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటుచేసి ఉచితంగా భోజనం ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటుచేసి రూ.5కే భోజనం పేదలకు అందించారన్నారు. జగన్ ప్రభుత్వం వచ్చాక అన్నా క్యాంటీన్లను మూసివేసి పేదల కడుపు కొట్టారని అన్నారు. పేదల కడుపు నింపడానికి తిరిగి అన్న క్యాంటీన్‌ను సురేష్‌నాయుడు ఆధ్వర్యంలో ఉచితంగా ఏర్పాటు చేయడం ఎంతో హర్షనీయం అన్నారు. సీఎం సురేష్‌నాయుడు మాట్లాడుతూ ప్రతి రోజు 2వేల నుంచి 2500మందికి ఉచిత అన్నదానం నిర్వహిస్తామని, అందరికి రుచికరమైన భోజనం అందించడమే తమ ఉద్దేశం అని పేర్కొన్నారు. అన్నా క్యాంటీన్ ప్రారంభోత్సవానికి టీడీపీ పెద్దలు యనమల రామకృష్ణుడు, గంటా శ్రీనివాస రావు తదితర పెద్దల చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వీఎస్ ముక్తియార్, పుట్టా సుధాకర్ యాదవ్, ఈవి సుధాకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, పద్మనాభరెడ్డి, నల్లబోతుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

దళితవాడ సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-కడప రూరల్ : నగరపాలక సంస్థలో స్పందన కార్యక్రమంలో కడప నగర కమిషనర్‌కు 48వ డివిజన్ రామరాజు పల్లి ఎస్సీ కాలనీ స్మశాన వాటికలు అభివృద్ధి చేయాలని, హోమియోపతి కాలేజీ రోడ్డు నిర్మించాలని దళిత హక్కుల పోరాట సమితి విన్నవించింది. ఈ సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బందెల ఓబయ్య, కానగల మునెయ్య మాట్లాడుతూ కడప నగర కమిషనర్ దృష్టికి దళిత కాలనీల అభివృద్ధిపై అధికారులు దృష్టి పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు. మా సమస్యలు పలు దఫాలుగా స్పందనలో వివిధ ప్రజావాణిలలో అభ్యర్థనలు ఇస్తూ ఉన్న పరిష్కారం కాలేదదని కావున ఇప్పటికైనా వాటిని పరిష్కరించాలని వారు డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయ కులు మనోహర్ రెడ్డి, వెంకటసుబ్బయ్య, రవి పాల్గొన్నారు.

పెట్రో ధరలను ఓవర్‌టేక్ చేసిన టమోటా

నిన్నగాక మొన్న జీవాలకు అప్పగింత- నాడు కిలో పది నేడు రూ.120లు

విశాలాంధ్ర-పులివెందుల: టమోటా ధరలు పెట్రో ధరలను ఓవర్‌టేక్ చేశాయి. నిన్నగాక మొన్న మూగజీవాలకు అప్పగించిన టమోటా నేడు కనివినీ ఎరుగని రీతిలో వాటి పెరిగాయి. నాడు కిలో పది రూపాయల చొప్పున పలికిన టమోటా ధరలు నేడు రూ.120లకు చేరాయి. జిల్లా పరిధిలోనే కాకుండా దేశవ్యాప్తంగా టమోటా కొరత రావడం ప్రజలను కలవరపెడుతోంది. ఇప్పట్లో ధరలు తగ్గే సూచన కన్పించలేదు. పంట చేతికొచ్చిన తర్వాత వీటి ధరలు యధాస్థితికి వచ్చే అవకాశం ఉంటుందని వ్యాపారులు చెబుతున్నారు. టమోలు నిల్వ ఉంచుకునే అవకాశం లేకపోవడంతో వాటి ధరలు ఎలా ఉన్న విక్రయించి సొమ్ము చేసుకోవాల్సి ఉంది. నిన్నగాక మొన్న టమోటాలు గిట్టుబాటుకాకపోవడం పంటను మూగజీవాలకు అప్పగించారు. మరికొంత మంది రోడ్డున పడవేశారు. మరికొంత మంది దానధర్మం చేశారు. ఇలాంటి దుస్థితి వస్తుందని రైతు ఏనాడు కలకనలేదు. టమోటా ధరలు ఎప్పుడు పెరుగుతాయో ఎప్పుడు పతనమవుతాయో తెలియలేని పరిస్థితి. కానీ ఈ దఫా ఎన్నడూ లేవి విధంగా విపరీతమైన ఎండల కారణంగా అనుకున్న స్థాయిలో రైతులు సాగ చేపట్టలేదు. పులివెందుల నియోజకవర్గ పరిధిలో ప్రతి ఏటా సాగు వివరాలు పరిశీలిస్తే. పులివెందుల మండల పరిధిలో రెండు వందల హెక్టార్లు, చక్రాయపేటలో 85హెక్టార్లు, లింగాలలో 1367హెక్టార్లు, సింహాద్రిపురంలో 8హెక్లార్లు తొండూరులో 26హెక్టార్లు, వేములలో 372హెక్టార్లు చొప్పున సాగవుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఆ మేరకు ఈ దఫా సాగువిస్తీర్ణం జీరోకు చేరింది. విపరీతమైన ఎండలకు తోడు అధిక ఉష్ణోగ్రతలు ఇత్యాది కారణాల వల్ల టమోటా సాగు చేయలేక పోయినట్లు రైతులు వ్యాఖ్యానిస్తున్నారు. అయితే టమోటాలు పెరిగిన నేపధ్యంలో రైతు బజార్లుఓ కిలో రూ.50లుచొప్పున విక్రయించేలా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయి. కానీ అవి ఆచరణలో సాధ్యంకాలేదు. ఇదిలావుండగా ఇప్పుడిప్పుడు ఎండలు తగ్గి వాతావరణం కొంత మేర చల్లబడుతోంది. ఈ నేపధ్యంలో టమోటా సాగిస్తే నెల లేదా నెలన్నర వ్యవధిలో టమోటా దిగుబడి చేతికందే అవకాశం ఉంది. అంత వరకు పెరిగిన ధరలతో సరిపెట్టుకోవాల్సి ఉంది. ధనవంతులు, బడాబాబులు, సంపన్నవర్గాలు మినహాయిస్తే పెరిగిన టమోటా ధరలు సామాన్యులకు రుచింపలేదు. త్వరలో వీటి ధరలు అందరికీ అందుబాటులో ఉండే విధంగా అదుపులోకి వస్తాయని, ఆ మేరకు ప్రభుత్వాలు కృషి చేస్తాయని ఆశిద్దాం.

ఆంజనేయ స్వామి దేవాలయ పాలకమండలి సభ్యుల ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణం లోని పాతమార్కెట్‌లో గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ నూతన పాలక మండలి సభ్యులు ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పాల్గొని పాలకమండలి సభ్యుల తో ప్రమాణ స్వీకారం చేయించారు. దేవాలయం చైర్మెన్‌గా కె.వి.ఎస్ సత్య నారాయణ, మరియు పాలకమండలి సభ్యులుగా సుంకు కిషోర్‌బాబు, పి.వి జగదీష్, బి.సంగీత, కె.నాగరత్నమ్మ, కె.మాబున్నీలు ప్రమాణస్వీకారం చేశారు. ప్రతి ఒక్కరికి ఆ దేవుని ఆశీస్సులు ఉండాలని అన్నారు. ఈ కర్యక్ర మంలో మున్సిపల్ చైర్మెన్ బి.లక్ష్మిదేవి నాగరాజు, మున్సిపల్ వైస్‌చైర్మెన్ పాతకోట బంగారురెడ్డి, వైకాపా రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాయలసీమ పోలీస్‌కంప్లైంట్ అథారిటీ బోర్డ్ మెంబర్ కాకర్ల నాగశేశారెడ్డి, కామిశెట్టి బాబు పాల్గొన్నారు.

స్కూల్ బస్సు కింద పడి చిన్నారి మృతి

విశాలాంధ్ర-జమ్మలమడుగు : జమ్మలమడుగు పట్టణంలో స్కూల్ బస్సు కింద పడి చిన్నారి మృతి చెందిన విషాద సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు, తల్లిదండ్రులు తెలిపిన వివరాల మేరకు దఫేదార్ జుయున్ (4) అనే చిన్నారి పట్టణంలోని విశ్వజ్యోతి స్కూల్ నందు నర్సరీ చదువుతోంది. తన కూతురిని ఉదయం తండ్రి విశ్వజ్యోతి స్కూల్‌కు స్కూటరుపై తీసుకెళుతుండగా ఇదే స్కూలుకు చెందిన స్కూల్ బస్సు తగిలి పాప అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ప్రమాదానికి విశ్వజ్యోతి స్కూల్ బస్సు డ్రైవర్ వేగంగా వాహనం నడపడంతోనే ప్రమాదం జరిగిందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. తమ చిన్నారి మృతిని చూసి తల్లడిల్లిపోయారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మండల విద్యా వనరుల అధికారిణిగా టి.బేబీ

విశాలాంధ్ర - కమలాపురం : మండల విద్యావనరుల శాఖ అధికారిగా టి.బేబి బాధ్యతలు చేపట్టారు. కడప జిల్లా పులివెందుల మైన్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ పదోన్నతిపై కమలాపురం మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల సమస్యలపై విద్యార్థులను ఎప్పటికప్పుడు విద్యాప్రమాణాలు శిక్షణతో పాటు ఉపాధ్యాయుల యొక్క విధి నిర్వహణపై ప్రత్యేక దృష్టి ఉంచుతామని తెలిపారు. ఇక్కడ పనిచేసిన విద్యా వనరుల అధికారి జాఫర్ సాదిక్ విఎన్‌పల్లి మండలం విద్యా వనరుల అధికారిగా బాధ్యతలు చేపట్టారు.

ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు పట్టణము లోని వనిపెంట రోడ్ లోని బ్రహ్మం గారి ఆలయము నందు గురు పూర్ణిమ పండుగ సందర్భంగా బ్రహ్మం గారి ఆలయ కమిటీ బ్రహ్మం గారి ఆలయము చైర్మన్, మైదుకూరు అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ మాచనూరు సుబ్బారాయుడు ఆధ్వర్యంలో మధ్యాహ్నము అన్నదానము కార్యక్రమం ప్రజలందరికీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో పూజలు నిర్వహించి భక్తుల ఆశీర్వాదాలు పొందారు.

రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచడం దారుణం: టీడీపీ

విశాలాంధ్ర-వేంపల్లె: రిజిస్ట్రేషన్ 50 నుంచి వందశాతం పెంచడం అత్యంత దారుణమని టీడీపీ నాయ కులు షబ్బీర్, బాల స్వామిరెడ్డిలు ధ్వజ మెత్తారు. వేంపల్లె టీడీపీ కార్యాలయంలో సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ రెండు సెంట్ల స్థలంలో పేదలు ఇళ్లు నిర్మించుకోవాలంటే రిజిస్ట్రేషన్ చార్జీలు తడిసి మోపెడవుతన్నాయన్నారు. 50శాతం నుంచి ఒక్కసారిగా వందశాతం వరకు రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచి పేదల నడ్డివిరుస్తోంటూ జగన్ ప్రభుత్వంపై విరుచుకు పడ్డారు. వేంపల్లె పంచాయతీ పరిధిలో సబ్ రిజిస్టర్ కార్యాలయం ఎదుట ఒక చదరపు అడుగు రూ.1300లు ఉన్న దాన్ని రూ.1800లు రెండువేల రూపా యల వరకు పెంచా రన్నారు. మరికొన్ని ప్రాంతాలల్లో చదరపు అడుగు రూ.3500ల వరకు పెంచారన్నారు. యూజర్ చార్జీలు డాక్యుమెంటుకు రూ.250 లు ఉంటే ఇప్పుడు దాన్ని రూ.500ల వరకు పెంచారన్నారు. జగన్ పాలన అన్ని రంగాలల్లో ఘోరం గా విఫలమైందని ధ్వజమెత్తారు. విద్యుత్ చార్జీలు కూడా బాగా పెంచారన్నారు. సామాన్యులు చెల్లించలేని స్థితిలో విద్యుత్ చార్జీలు ఉన్నాయని వారు ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ రాష్ట్ర వ్యాప్తంగా విజయధంగా మోగించడం ఖాయమన్నారు. భారీ మెజారిటీతో టీడీపీ గెలుస్తుందని వారు ధీమా వ్యక్తంచేశారు. కార్యక్రమంలో జగన్నాధరెడ్డి, ఎద్దుల శేషారెడ్డి, మహ్మబూబ్ షరీఫ్, ఎన్ కృష్ణారెడ్డి, రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో జగనన్నా గోరుముద్దను పరిశీలించిన ఎంపీపీ

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని రేకులకుంట గ్రామపంచాయతీలో ప్రభుత్వ పాఠశాలలు జగనన్నా గోరుముద్దలో భాగంగా మధ్యాహ్నం భోజనాన్ని ఎంపీపీ వీరనారాయణ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి వెంగమునిరెడ్డితో కలిసి పరిశీలించి, విధ్యార్దులతో కలిసి భోజనం చేశారు. విధ్యార్దులకు అన్నం వడ్డించి ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద విధ్యార్ధులను దృష్టిలో పెట్టుకొని ప్రతి విధ్యార్ధి చక్కగా చదువుకోవాలని లక్ష్యంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి విధ్యార్ధులకు నాణ్యమైన విద్య, పాఠశాలలో మనబడి నాడు-నేడు ద్వారా విధ్యార్దులకు మౌళిక సదుపాయాలు సుందరంగా తీర్చిదిద్ది, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, నోట్‌బుక్స్ అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి పుల్లయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రజాప్రతినిధులు అనంతరం జగనన్నా సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్నా సురక్షతో అధికారులు గ్రామాల్లోకి వచ్చి గ్రామంలో ఇంటింటికి తిరిగి గ్రామ సమస్యలను ప్రభుత్వ పథఖాలు అర్హులైన వారికి అందుతున్నాయా లేదా దానిపైన సర్వే చేసి వాలంటీర్ల ద్వారా అధికారులతో సమస్యలు పరిష్కరించేవిధంగా ఈ కార్యక్రమాన్ని అధికారులతో, ప్రజాప్రతినిధులతో కలిసి చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగిపోగు జ్యోత్స్న, మండల వైస్ ఉపాధ్యక్షురాలు సుహాసిని, వైకాపా సీనియర్ నాయకులు రాజానాయుడు, వివిధ శాఖల అధికారులు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమంలా 'జగనన్న సురక్ష'

ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు అడుగుతున్న తొలి ప్రభుత్వమిదే: ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పేదవాడు ఎలా ఉన్నా ఏ ఒక్కరూ పట్టించుకోని పరిస్థితులు పోయి..ప్రతి పేదవాడికి మంచి జరగాలన్న తపన, తాపత్రయంతో అడు గులు వేస్తున్న ఇలాంటి ప్రభుత్వం దేశ చరిత్రలో ఎక్కడా ఉండదని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి ఉద్ఘాటించారు. స్థానిక పురపాలక రెండవ సచివాలయం పరిధిలోని వినాయకనగర్‌లో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమం మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 99శాతానికి పైగా అర్హులందరికీ పథకాలు అందుతున్న పరిస్థితి ఉందన్నారు. అయితే సాంకేతిక కారణాలో, మరే ఇతర కారణాల వల్లో మిగతా ఒక్కశాతం మంది కూడా మిగిలిపోకూడదన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమంచేపట్టిందని ఆయన వివరించారు. ప్రతి ఇంట్లో ఏ చిన్న సమస్య వున్నా దానిని పరిష్కరించాలన్న చిత్తశుద్ధితో వ్యవహరిస్తున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కుల, మత, వర్గ, పార్టీలకు అతీతంగా లంచాలకు, వివక్షకు తావులేకుండా..నూటికి నూరుశాతం సంతృప్తి స్థాయిలో పారదర్శకంగా సంక్షేమ ఫలాలు అందించాలన్నదే వైసీపీ ప్రభుత్వ ఆశయమని ఆయన స్పష్టం చేశారు. అనంతరం 11 రకాల ధృవీకరణ పత్రాలను ఎటువంటి సేవా రుసుం లేకుండా లబ్దిదారులకు పంపిణీ చేశారు.

సమస్యలు ప్రస్తావన: పురపాలిక పరిధిలోని 2, 3 కౌన్సిల్ వార్డులకు సంబందించిన పలువురు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఇందిరమ్మ కాలనీకి రస్తా సౌకర్యం లేక గృహ నిర్మాణాల పనులు నిలిచిపోయాయని సమస్యలు పరిష్కరించాలని వినతి చేశారు. అలాగే వినాయకనగర్ సమీప వీధులకు నీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన పక్కా గృహాలకు సంబందించి బిల్లుల మంజూరులో జాప్యం జరుగుతోందని వాపోయారు.కొందరు మహిళలు పింఛన్లు మంజూరుకావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

సమస్యలను సావధానంగా ఆలకించిన నాయకులు వాటిని వీలైనంత త్వరలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ వర్రా చంద్రకళ, కౌన్సిలర్ భాస్కర్, కోఆప్షన్ సభ్యులు దాసరి సూర్యనారాయణరెడ్డి, సీనియర్ నేతలు వర్రా డేవిడ్‌తో పాటు కమీషనర్ పగడాల జగన్నాథ్, మేనేజర్ పుల్లయ్య, ఆర్ఓ గంగిరెడ్డి, డీపీఓ వినోద్‌రెడ్డి, మెప్మా సీఓ వసంతరెడ్డి, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎకో గ్రీన్ పార్క్‌ను సిఎం చేత ప్రారంభించాలి

నగరపాలక కమీషనర్‌కు సిపిఐ వినతి

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప నగర పరిధిలోని ఉక్కాయ పల్లి డంపింగ్ యార్డ్ స్థానంలో నిర్మితమైన ఎకో గ్రీన్ పార్క్ ను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేత ప్రారంభించి పార్కును త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సిపిఐ నగర కార్యదర్శి యన్.వెంకటశివ డిమాండ్ చేశారు. సోమవారం నగరపాలక సంస్థ స్పందనలో కమీషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్‌కు సిపిఐ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వెంకటశివ మాట్లాడుతూ ఉక్కాయపల్లె కంపోస్ట్ యార్డ్‌తో నగర వాసులకు ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పదేళ్ల కిందట కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రపంచ బ్యాంకు నిధులతో శాస్త్రీయ పద్ధతిలో డంపింగ్ యార్డ్‌ను శుద్ధి చేస్తూ గ్రీన్ ఎకో పార్కు నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. కడప నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టిన, ప్రస్తుతం వైకాపా రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామి రెడ్డికి చెందిన రాంకీ సంస్థ నాడు 15 కోట్ల వ్యయంతో పార్క్ పనులు ప్రారంభించి మూడేళ్ల కిందట పనులు పూర్తయ్యేసరికి దాదాపు 25 కోట్ల రూపాయలు ఖర్చు చేశారన్నారు. మూడు, నాలుగేళ్ల కిందటనే పార్క్ పనులు పూర్తయినా నగరపాలక అధికార యంత్రాంగం పార్కును ప్రారంభించకుండా, వాడుకలోకి తీసుకురాకుండా ఉండటం దారుణమన్నారు. ఇప్పటికైనా 11 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న గ్రీన్ ఎకో పార్క్ భారీ ప్రాజెక్టును మరి కొద్ది రోజుల్లో కడప నగరానికి విచ్చేయుచున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేత ప్రారంభించేందుకు కడప నగరపాలక యంత్రాంగం తగు చర్యలు వెంటనే చేపట్టాలని కోరారు. పార్కు ప్రారంభం తర్వాత ప్రైవేట్ సంస్థలకు /వ్యక్తులకు అప్పజెప్పకుండా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలోని పార్క్ నిర్వహణ చేపట్టాలని కోరారు.

రోడ్డు నిర్మాణం చేపట్టని కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్టులో పెట్టాలి: 48 వ డివిజన్ పరిధిలో పరమేశ్వర స్కూల్ నుండి హెూమియోపతి కాలేజ్ వరకు రోడ్డు నిర్మాణానికి కాంట్రాక్టు పొంది, కంకర పరిచి, నెలల తరబడి రోడ్డు నిర్మాణం చేపట్టకుండా వాహనదారులను, స్థానిక ప్రజలను, విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న సంబంధిత కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్టులో పెట్టి కేసు నమోదు చేయించాలని కమీషనర్‌ను సిపిఐ నగర కార్యదర్శి వెంకట శివ కోరారు. కమీషనర్‌కు వినతి పత్రం సమర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్రహ్మణ్యం,బాదుల్లా నగర కార్యవర్గ సభ్యులు మనోహర్ రెడ్డి, ఓబయ్య, బ్రహ్మం, చంద్రశేఖర్ రెడ్డి, రాపూరి మధు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

విశాలాంధ్ర-కడప : కడప నగర శివారు లోని ప్రభుత్వ వైద్య కళాశాల రిమ్స్‌లో ఘనం గా గురు పౌర్ణమి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేఖ పాల్గొన్నారు. సురేఖ మాట్లాడుతూ ఈ రోజు హిందువులు ప్రతి సంవత్సరం ఆషాఢ శుద్ధ పౌర్ణమి రోజున గురుపౌర్ణమి లేదా వ్యాసపౌర్ణమిని వ్యాసమహాముని పుట్టిన రోజు కావున ఈ రోజుకింత ప్రాధాన్యత ఉండడంతో చదువు చెప్పే గురువును, మంత్రోపదేశం చేసిన గురువును యథోచితంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ నాయక్, మెడికల్ కళాశాల అన్ని విభాగాల వైద్య అధ్యాపకులు, వైద్య కళాశాల సిబ్బంది, మెడికల్ హెల్త్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ గురవయ్య, సీనియర్ అసిస్టెంట్లు శ్రీనివాసులు పాల్గొన్నారు.

అట్లూరులో: మండలంలోని కొండూరు గ్రామం బస్టాప్ సమీపంలో వెలసిన షిరిడీ సాయి మందిరంలో గురుపౌర్ణమి మహోత్సవం ఆలయ ధర్మకర్త సీనియర్ జర్నలిస్టు జిపి నరసింహరాజు ఘనంగా నిర్వహించారు. మందిరంలో వేకువజాము నుంచే అర్చకులు ప్రత్యేకపూజలు, అభిషేకాలు, హెూమం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు, అధికారులు, నాయకులు, ప్రజలు హాజరై సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం హారతి కార్యక్రమం నిర్వహించారు.

సిద్ధవటంలో :శ్రీ భారతి హై స్కూల్ నందు ఘనంగా వేద వ్యాసుని జన్మదినోత్సవ వేడుకలు జరుపుకున్నారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముక్కర నిర్మలాదేవి మాట్లాడుతూ ఆత్మ సాక్షాత్కారం పొందిన గురు పురంపరను పూజించే రోజు ఆషాఢ పౌర్ణమి, గురు పౌర్ణమి అని, మనకు వేద వాఙ్మయాన్ని, బ్రహ్మ సూత్రాలను, మహాభారతాన్ని, భగవద్గీతను, అష్టాదశ పురాణాలను సమస్త మానవాళికి అందించిన వేదవాసుల వారిని తమ తమ సాంప్రదాయాలను అనుసరించి గురుపరంపరను పూజించుకునే రోజే ఆషాడ పౌర్ణమి అదే మనకు గురు పౌర్ణమి అని విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వేదవ్యాసుని పైన వ్యాసరచన పోటీలు మరియు చిత్రకళ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

రాష్ట్ర భవిష్యత్తు అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం :పుట్టా

విశాలాంధ్ర - మైదుకూరు : చాపాడు మండలం పల్లవోలు గ్రామంలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేసిన మైదుకూరు టీడీపీ ఇంచార్జ్ మాజీ టిటిడి చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ తెలుగుదేశం పార్టీ అధినేత ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారంటీ పథకాలను పేద, బడుగు,బలహీన, వెనుకబడిన ప్రజలందరికీ వివరించారు. రైతన్నకు తెలుగుదేశం అండగా ఉంటుందని వారికి ప్రతీ యేటా వ్యవసాయ అవసరాల కోసం రూ. 20 వేల ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు. నేను రెండు సార్లు పోటీ చేసి ఓడిపోయయినా సరే ప్రజలకోసం పని చేస్తూనే ఉన్నా నాకు కూడా ఒక్కసారి అవకాశం ఇచ్చి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని గ్రామంలోని అక్క, చెల్లమ్మలను, అన్న,తమ్ముళ్లను ప్రజలందరి ని ఈ సందర్భంగా అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో అన్నవరం సుధాకర్ రెడ్డి తో పాటు పల్లవోలు రామాంజనేయులు, రామ్మోహన్, సీనియర్ టిడిపి. నాయకులు మునిశేఖర్ రెడ్డి, వైవి సుబ్బారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రవిశంకర్ రెడ్డి, నాయాబ్ రసూల్, నారపురెడ్డి, మిల్లు శీను, మధు, సుదర్శన్, రవీంద్ర, సలీం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టైలరింగ్ సెంటర్ ప్రారంభం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : స్థానిక పోరుమామిళ్ల పట్టణం లోని ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ ఆధ్వర్యంలో నడపబడు తున్న చిత్తా లూర్దు మర్రెడ్డి టైలరింగ్ ట్రైనింగ్ సెంటర్‌ను డా.గీత థామస్ రెడ్డి చిత్తా దంపతులు ప్రారంభిం చారు. ఈ కార్యక్రమానికి రంగసముద్రం గ్రామ పంచాయతీ సర్పంచ్ గారైన చిత్తా. రవి ప్రకాష్ రెడ్డి గారు మరియు గిరి ప్రణీత్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై టైలరింగ్ సెంటర్ ను ప్రారంభించారు. వీరు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ఈ టైలరింగ్ సెంటర్ ను ప్రారంభించి ఎంతో మందికి ఉపాధిని కల్పించడం జరిగిందన్నారు. మా కుటుంబ మంతా కూడా సేవా కార్యక్రమాల లో పాల్గొంటూ విద్యా, వైద్య, ఉపాధి కల్పనల ద్వారా అనేక మందికి సేవలందిస్తున్నామన్నారు. కావున ప్రతి ఒక్కరూ మా ద్వారా జరిగే సేవా కార్యక్రమాలను సద్వినియోగపరు చుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి శిక్షణ పొందడానికి హాజరైన 20 మంది విద్యార్థులు,సంస్థ ప్రతినిధులు హాజరై సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

యర్రగుంట్ల సీఐగా ఈశ్వరయ్య

విశాలాంధ్ర- యర్రగుంట్ల : ఎర్రగుంట్ల అప్‌గ్రేడ్ (యు/జి) పోలీసుస్టేషన్ సీఐగా ఆర్.ఈశ్వరయ్యను నియమిస్తూ కర్నూలు రేంజ్ డీఐజీ ఎస్.సెంథిల్‌కుమార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ సీఐగా పనిచేస్తున్న మంజునాధరెడ్డి అవినీతి నిరోధకశాఖ (ఏసీబీ) దాడులలో పట్టుబడి రిమాండ్‌లో ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కర్నూలులో వీఆర్‌లో ఉన్న ఈశ్వరయ్యను ఇక్కడికి బదిలీ చేస్తూ డీఐజీ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. నేడో, రేపో ఈశ్వరయ్య ఇక్కడ బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది.

పేదలకు అన్నదానం దేవుని పరమార్థం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండలం చెరువు కట్టపై వెలసిన కాశీ విశ్వేశ్వర శివాలయం నందు ప్రతి సోమవారం అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం అన్నవాయితీ అయితే సోమవారం నాడు గురుపౌర్ణిమ మరియు సోమవారం కలిసి రావడంతో మంటపంపల్లెకు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు 1994 మరియు 1995 బ్యాచ్ విద్యార్థులు సోమవారం నాడు శివాలయము నందు పేదలకు, బాటసారుల కు, యాచకులకు, భక్తులకు రాగి సంగటితో కూడినటువంటి సెనగ గింజల పచ్చడి, కూరలు ఏర్పాటు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆలయ ధర్మకర్త గుండ్రాతి మహేశ్వరయ్య, ఆలయ ప్రధాన అర్చకులు ఎనమదాల కిరణ్ కుమార్ వారి కుటుంబ సభ్యులకు దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని స్వామివారికి పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కొత్తపల్లి బెబ్బులి రాయుడు దత్తాత్రేయ సీనియర్ పాత్రికేయులు ముస్తఫా, ప్రసాద్ రెడ్డి, నాగముని, చంద్రబాబు నాయుడు, రమణ పాల్గొన్నారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా



ఫిర్యాదులపై సత్వరం స్పందించి న్యాయం చేయాలి : ఎస్పీ

విశాలాంధ్ర-కడప : జిల్లాలో బాధితులు పోలీసు శాఖకు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ అన్బురాజన్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అన్బురాజన్ 'స్పందన' కార్యక్రమంలో బాధితులతో స్వయంగా ముఖాముఖి మాట్లాడి, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారి సమస్యలను తెలుసుకున్నారు. 'స్పందన' ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

జేబులు నింపుకునేందుకే తాగునీటి పైపులైన్ ఏర్పాటు

బ్రహ్మంసాగర్ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ కాదు : సీపీఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : రూ.826 కోట్ల అంచనా వ్యయంతో కేంద్ర ప్రభుత్వ వాటా 30% రాష్ట్ర ప్రభుత్వ వాటా 70 శాతం నిధులతో కడప నగర ప్రజలకు శాశ్వత త్రాగునీటి పథకానికి బ్రహ్మం సాగర్ నుండి పైప్‌లైన్ ద్వారా 1.5 టీఎంసీల నీటిని కడపకు తరలించి శుద్ధి చేసిన జలాలను ఇండ్లకు సరఫరా చేసేందుకు గాను అమృత్ పథకం కింద నిధులను దుర్వినియోగం చేయడాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర వ్యతిరేకించారు. కడప దాహార్తి తీర్చేందుకుగాను గతంలో చేపట్టిన సోమశిల వెనుక జలాల ద్వారా నీటిని తరలించేందుకు ఎన్‌సిసి పనులు కట్టబెట్టి దాదాపు 25 కోట్లు ఖర్చుపెట్టి పైపులు కూడా వేశారన్నారు. అనేక కారణాల రీత్యా మూలనబడ్డ పనులను పునరుద్ధరించడం ద్వారా ఖర్చు తగ్గడంతో పాటు తక్కువ సమయంలో ఎక్కువ నీటిని తరలించొచ్చు అన్నారు. మరోవైపు గాలేరు నగరి పూర్తి ద్వారా - ఎర్ర చెరువు, పెన్నా నది - ఆది నిమ్మాయపల్లె ఆనకట్ట గ్రావిటీతో త్రాగునీటిని అందించొచ్చు అన్నారు. ఇన్ని అనుకూలమైన పరిస్థితులు ఉన్న సుదూరమైన బ్రహ్మంసాగర్ నుండి ఎత్తిపోతల ద్వారా తరలించడంలో ఎవరి ప్రయోజనాలు దాగి ఉన్నాయో స్పష్టం చేయాలి అన్నారు. కేవలం కాంట్రాక్టర్ల పేర్లతో అధికార పార్టీ నేతల జేబులు నింపుకోవాలని చూస్తే సహించేది లేదన్నారు. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఆదాయే డబ్బుతో పురాతన కాలం నాటి 3 ఇంచి పైపులైను స్థానంలో కుళాయి కనెక్షన్ల ఆధారంగా కొత్త పైపులైన్ తో పాటు అవసరమైన అన్ని ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం చేపట్టి 24 గంటలు నీళ్ళు అందించోచున్నారు. కడప నగర ప్రజల దాహార్తి తీర్చదానికి గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి సోమశిల రిజర్వాయర్ బ్యాక్ వాటర్ నుంచి నీళ్లను అందించాలని పైపుల నిర్మాణం కూడా చేపట్టడం జరిగిందన్నారు. అయితే ఆ పనులు అర్థాంతరంగా నిలిచిపోయాయని. ఇప్పుడు కొత్త ప్రతిపా దన ప్రకారం బ్రహ్మ సాగర్ నుంచి నీళ్లను తరలించడం వల్ల ఎక్కువ వ్యయం అవుతుందని అదేవిధంగా బ్రహ్మ సాగర్ రిజర్వాయర్ ఆయకట్టు రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రహ్మం సాగర్‌లో నీటి కొరత వల్ల ఇప్పటికే కుందూ నది నుంచి ఎత్తిపోతల పథకానికి పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు.. ఇంత ఖర్చు పెట్టి బ్రహ్మ సాగర్‌కు నీళ్లు వచ్చిన తర్వాత వాటిని రైతులకు ఉపయోగపడే విధంగా ఉండాలి తప్ప సుదూర ప్రాంతమైన కడప నగరానికి ఈ నీటిని తీసుకు వెళ్లడం అనేది అవివేకం అన్నారు. కడప నగరానికి తాగే నీటి అవసరాలు కోసం గతంలో వైయస్సార్ ప్రతిపాదనల ప్రకారం సోమశిల బ్యాక్ వాటర్ ద్వారా అయినా నీటిని తీసుకు వెళ్ళవచ్చు అన్నారు. అలా కాని పక్షంలో ఆదినిమ్మాయపల్లె ఆనకట్ట వద్ద మినీ రిజర్వాయర్ నిర్మించి అక్కడ నీటిని నిలువ చేసి తద్వారా కడప తాగునీటి అవసరాలతో పాటు కేసి కెనాల్ ఆయకట్టు స్థిరీకరణ కూడా సాగు నీరు ఉపయోగపడతాయని తెలిపారు.తద్వారా రైతులు సకాలంలో నారుమడులు వేసుకోవచ్చు, అలాగే కడప నగర ప్రజల దాహార్తి కూడా తీరుతుందన్నారు. ప్రభుత్వం డబ్బులను కాంట్రాక్టర్లకు అప్పన్నంగా కట్టబెట్టేందుకు ఇలాంటి పిచ్చి తుగ్లకు చర్యలను తీసుకోవడం దుర్మార్గమన్నారు. బ్రహ్మం సాగర్ నుంచి కడప నగరానికి నీళ్లను తీసుకు వెళ్లాలనే ఆలోచనలకు స్వస్తి పలకాలని, ఆదినిమ్మాయ పల్లె ఆనకట్ట వద్ద మినీ రిజర్వాయర్ నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎంవి సుబ్బారెడ్డి, సిపిఐ నగర సహాయ కార్యదర్శి కేసి బాదుల్లా పాల్గొన్నారు.

మల్లెమాలకు అరసం కడప శాఖ సంతాపం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ప్రముఖ కథా రచయిత, వైద్యులు డా.మల్లెమాల వేణుగోపాలరెడ్డి మరణం పట్ల అభ్యుదయ రచయితల సంఘం కడప జిల్లా అధ్యక్షులు ఆచార్య ఎన్.ఈశ్వర రెడ్డి,ప్రధాన కార్యదర్శి డా. టి.సురేష్ బాబు సంతాపం ప్రకటించారు. సామాజిక బాధ్యతతో ఆయన రాసిన కథలు సమకాలీన సమస్యలను ప్రతిఫలించాయని, మానవీయ దృక్పథం ఆయన కథల్లో ఒక లక్షణంగా ఉంటుందని పేర్కొన్నారు. సిపి బ్రౌన్ గ్రంథాలయ నిర్మాణంలో ఆయన పాత్ర చాలా ఉందని, కడప జిల్లా రచయతల సంఘం అధ్యక్షుడిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. శ్రీ శ్రీ, కొడవటిగంటి, గొల్లపూడి మారుతీ రావు, తనికెళ్ల భరణి,కొంగర జగ్గయ్య తదితర సాహిత్య, సినీ కళాకారులను కడపకు రప్పించి సాహిత్య సభలకు కొత్త శోభను అందించిన ఘనత ఆయనిది అని అన్నారు. ఆరోగ్యం సహకరించక పోయినా సాహిత్య కార్యక్రమాలకు ఆహ్వానిస్తే తప్పక హాజరయ్యేవారని, సానుకూల దృక్పథంతో ప్రసంగాలు చేసే వారని అన్నారు. ఆయన మరణం సాహిత్య లోకానికి పెద్ద లోటు అని తెలిపారు.ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

చెన్నూరు ఎంఈఓగా గంగిరెడ్డి

విశాలాంధ్ర - చెన్నూరు : చెన్నూరు మండల విద్యాశాఖ అధికారిగా గంగిరెడ్డి నియమితులయ్యారు. సోమవారం ఆయన పదవీ బాధ్యతలను చేపట్టారు. నందలూరులో పని చేస్తూ బదిలీపై చెన్నూరుకు రావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాలల బలోపేతం కోసం కృషి చేస్తానని, పిల్లలకు సరైన బోధన అందించే విధంగా ఉపాధ్యా యులతో మాట్లాడి సమన్వయంతోనే పిల్లలకు మెరుగైన విద్యను అందిస్తామని పేర్కొన్నారు. పాఠశా లలో మెరుగైన వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటా మన్నారు. ఉపాధ్యా యుల బోధన తీరుపై విద్యార్థులను అడిగి తెలుసుకుని పిల్లల కు అర్థమయ్యే విధంగా విద్యాబోధన అందిస్తామని తెలిపారు.

నాటుసారా స్వాధీనం

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె మండలం నేల వరంతాండ గ్రామంలో కంభం శ్రీనివాసులరెడ్డి నుంచి 5లీటర్ల నాటు సారా చేసుకున్నట్లు ఎస్ఐ తిరుపాల్‌రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడు తూ రాబడిన సమాచారం మేరకు నేలవరం తాండ సమీపం లోని ఓ అరటితోటలో శ్రీనివాసురెడ్డి నాటు సారా తయారు చేస్తున్నారన్నారు. శ్రీనివాసరెడ్డిని అరెస్టు చేయడంతో పాటు సారాను స్వాధీనం చేసుకున్నామన్నారు. సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ దాడులు చేపట్టామని ఎస్ఐ వెల్లడించారు.

ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలం బోనాల గ్రామంలో సోమవారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో వెలసిన సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. అదే విధంగా గ్రామంలో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం కూడా ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి.

పులివెందులలో: పులివెందుల పట్టణంలో వెలసిన షిరిడి

సాయిబాబా ఆలయంలో సోమవారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణ పరిధిలోని సాయిబాబా ఆలయం, అలాగే పట్టణ శివార్లలోని పార్నపల్లె వెళ్లే మార్గంలో వెలసి సాయిబాబా మందిరంలో సాయినాథుడి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాయంత్రం సాయిబాబా గ్రామోత్సం నిర్వహించారు.

దోమల వ్యాప్తిని అరికట్టాలి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : డెంగ్యూ దోమ పుట్టకూడదు.. పుట్టినా దోమ కుట్టకూడదు అని పీహెచ్‌సీ డాక్టర్ హిమ శ్వేత అన్నారు. సోమ వారం ఒంటిమిట్ట మండలంలోని డెంగ్యూ నివారణ వారోత్స వాలలో భాగంగా మండలంలోని రాచపల్లె గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ డెంగ్యూ నివారణ వారోత్సవాలు జులై 1 నుంచి డిసెంబర్ 31వ తేదీ వరకు జరుగుతాయని ఆమె తెలిపారు. డెంగ్యు నివారణపై రాచపల్లె ప్రధాన పాఠశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు విద్యార్థులు పరీక్షలు రాసి ఉత్తీర్ణులైన వారికి డాక్టర్ హిమశ్వేత బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మలేరియా అధికారి ఐ.సుబ్బరాయుడు, బాష, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

వేతనాలు ఇప్పించండి

ఎమ్మెల్సీ రామచంద్ర రెడ్డికి ఏఐటీయూసీ వినతి

విశాలాంధ్ర-కడప రూరల్ : స్వచ్ఛభారత్ లోని హరిత రాయబారులకు జగనన్న క్లాప్ మిత్రులకు 15 నెలల వేతనాలు అందక కుటుంబ పోషణకు కష్టమవుతున్న దని మా గోడును ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సోమవారం రాయలసీమ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డికి కార్యాలయంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగసుబ్బారెడ్డి, స్వచ్ఛభారత్ కార్మికుల యూనియన్ (ఎఐటీయుసి) గౌరవాధ్యక్షులు కే.సి.బాదుల్లా జిల్లా కార్యదర్శి హనుమంతు, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, సుధాకర్, కొండయ్య సహాయ కార్యదర్శి ప్రతాప్‌లు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15 నెలలు తరబడి కార్మికులకు వేతనాలు అందగా గ్రామ పంచాయతీలలో పనులు నిలుపు దలచేసి రిక్షాలు, ఆటోలను పక్కన పెట్టి వేరే పనులకు వెళ్లి కుటుంబాన్ని పిల్లల చదువులను చదివించుకోవాల్సిన దుస్థితి నెలకొన్నదని తెలిపారు. సర్పంచులకు ఇవ్వాల్సిన 15 ఆర్థిక సంఘం నిధులు ఇవ్వకుండానే క్లాప్ మిత్రలకు వేతనాలు చెల్లించాలన్న ప్రభుత్వ ఆదేశాలు ఎక్కడ అమలు అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం దృష్ట్యా గ్రామీణ ప్రాంతాలలో ప్రజా ఆరోగ్య రక్షణకై ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు యుద్ధ ప్రాతిపదికన వేతనాలు అందించేందుకు ముందుకు రావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 680 ప్రకారం కనీస వేతనం రూ.10000లు ఇచ్చి ఈపీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని కోరారు.

శ్రీసాయిబాబా మందిరంలో అన్నదానం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధి సాయినగర్‌లో కొలువుదీరిన శ్రీషిరిడీ సాయిబాబా మంది రంలో సోమవారం పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం జరిగింది. గురుపౌర్ణమి వేడుకల నేపథ్యంలో తొలుత బాబా వారికి ప్రత్యేక అభిషేకం, మహిళలచే శ్రీసాయి సత్యవ్రతం పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్న హారతి, అన్నదాన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. సాయంత్రం మహేశ్వరనగర్ శివాలయానికి చెందిన కోలాట బృందంచే కార్యక్రమం జరిగింది. అలాగే కడప రోడ్డులోని సుంకేసుల గ్రామ సమీపంలో గల శ్రీ షిరిడీసాయిబాబా సేవాశ్రమంలో కూడా గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. సాయినగర్‌లోని శ్రీ షిరిడీ సాయిబాబా మందిరంలో ఆలయ అర్చకులు కంచినాథం మారుతీ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో పూజలు జరిగాయి.

ఘనంగా గురుపూజ మహోత్సవాలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ప్రముఖ పుణ్యక్షేత్రంఅయిన వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయంలో ఉదయం గురుపూజ మహోత్సవాల సంధర్భంగా వీరబ్రహ్మేంద్ర స్వాముల వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భజన కార్యక్రమాలను నిర్వహించారు. అదేవిధంగా ఈశ్వరిదేవి ఆలయంలో కూడ అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు కార్యక్రమాలను చేపట్టారు. శిరిడి సాయిబాబా ఆలయంలో కూడ ఉదయం నుండి పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటుచేశారు.

గురుదేవునికి ఘనసత్కారం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడపకు చెందిన ఆధ్యాత్మికవేత్త, మార్గదర్శి అయిన అయ్యవారు రెడ్డిని సోమవారం గురుపౌర్ణమి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వై.ఆర్. బాలికోన్నత పాఠశాలలో ఆయన శిష్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అయ్యవారు రెడ్డి మాట్లాడుతూ తాను గత 25 సంవత్సరాలుగా కడపలోని ఆంధ్రప్రదేశ్ వై.ఆర్. బాలికోన్నత పాఠశాలలో ఉచితంగా మహిళలు, పురుషులు, యువకులకు యోగ నేర్పిస్తున్నానన్నారు. తన వద్ద అనేకమంది యోగ నేర్చుకొని శిష్యులుగా ఉన్నారన్నారు. యోగ ద్వారా ప్రతి మనిషి మానసిక ఉత్సాహాన్ని ఇస్తుందన్నారు. సమాజంలో అనేక సమస్యలతో మనిషి సతమతమౌతుంటారని మనిషి ప్రశాంతంగా ఉండా లంటే యోగ ద్వారానే సాధ్యమవుతుందని చెప్పారు. ఎల్లవేళలా యోగ నేర్చుకొనేందుకు ఆసక్తి గలవారు 98850 66814లో సంప్రదించవచ్చని తెలిపారు. ప్రతి రోజు ఉదయం 5.00 నుండి 6.30 వరకు క్లాసులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

9న ఫ్యాప్టో జిల్లా సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) చేపట్టిన మూడవ దశ పోరాట కార్యక్రమంలో భాగంగా జూలై 9వ తేదీ కడపలోని యుటిఎఫ్ భవన్ లో జరిగే జిల్లా సదస్సును జయప్రదం చేయాలని ఫ్యాప్టో చైర్మన్ మాదన విజయ కుమార్ పిలుపునిచ్చారు. జూలై 9న జరిగే సదస్సు జయప్రదానికై సోమవారం సాయంత్రం కడపలోని సీఎస్ఐ హైస్కూల్ ఆవరణలో ఫ్యాప్టో ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదన విజయకుమార్ మాట్లాడుతూ విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలు దీర్ఘకాలంగా పరిష్కారానికి నోచుకోకుండా అపరిష్కృతంగా మిగిలి ఉన్నాయన్నారు. వీటి సాధన కోసం ఎన్నోసార్లు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు ఉద్యమాలు చేపట్టినా ప్రభుత్వం స్పందించకుండా మొండిగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. డిమాండ్ల సాధనకై నిర్వహించబోయే ఈ సదస్సులో ఫ్యాప్టో రాష్ట్ర చైర్మన్ నక్కా వెంకటేశ్వర్లు, రాష్ట్ర సెక్రెటరీ జనరల్ చెన్నుపాటి మంజులతో పాటు వివిధ ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర నాయకులు పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో ఏపీటీఎఫ్(257) రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్యామ్ సుందర్ రెడ్డి, ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు పి.రమణారెడ్డి, ఎస్టీయూ రాష్ట్ర నాయకులు కె.బాల గంగిరెడ్డి, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు, నాయకులు గురు మోహన్, ఏపీటీఎఫ్(1938) నాయకులు ఆర్.అబ్దుల్లా, ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు జి.వెంకటసుబ్బారెడ్డి, బిటిఏ జిల్లా ప్రధాన కార్యదర్శి హరి కొండయ్య ఏపీటీఎఫ్ 257 జిల్లా నాయకులు ఖాదర్ భాష తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

విశాలాంధ్ర-సిద్దవటం : మండలంలోని ఏపీఎస్పీ 11వ బెటాలియన్ ఎదురుగా వెలసిన శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో సోమవారం గురుపౌర్ణమి వేడుకలను ఆలయ నిర్వాహకుడు ఆవులరెడ్డి ఘనంగా నిర్వహించారు. గురుపౌర్ణమి వేడుకల్లో భాగంగా మండల వైసీపీ ఇంచార్జి మేడా మధుసూదన్ రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురు పౌర్ణమి సందర్భంగా స్వామి వారికి కాగడాల హారతి, సుప్రభాతం, పంచామృ తాభిషేకం, నవగ్రహ హోమాన్ని నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం స్వామి వారి గ్రామోత్స వం, రాత్రి సాంస్కృతిక కార్య క్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ ఏకుల రాజేశ్వరి రెడ్డి, వైసీపీ మండల ప్రతినిధి ఉపాసి రమణారెడ్డి, పెద్దపల్లి సర్పంచ్ ప్రతినిధి తుర్రా ప్రతాప్, మాజీ సర్పంచ్ కే.వి సుబ్బయ్య, వైఎస్ఆర్సీపీ రైతు విభాగం మండల కన్వీనర్ పల్లె సుబ్బరామిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, ఎంపీటీసి చంద్రశేఖర్ రెడ్డి, పాలకొండ్రాయుడు, గాలి సుబ్రహ్మణ్యం, మలినేని పట్నం బ్రహ్మ రెడ్డి, కుప్పం వెంకట సుబ్బారెడ్డి, నేకనాపురం సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి, బొగ్గిడివారిపల్లి ఉప సర్పంచ్ యల్లారెడ్డి, ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ రావుల సుబ్బారెడ్డి, మిట్టపల్లి కాడే రమణ, కదిరయ్యగారి శ్రీనివాసులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

బండలాగుడు పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: గురుపౌర్ణమి సంధర్భంగా ప్రొద్దుటూరు నియోజిక వర్గంలోని దొరసానిపల్లె సాయి బాబ గుడి వద్ద బండలాగుడు పోటీలను మున్సిపల్ బంగారురెడ్డి ప్రారంభించారు. అలాగే ప్రథమ బహుమతి దాత అయిన బంగారురెడ్డిని ఒంటెద్దు బండలాగుడు కమిటీ సభ్యులు మార్తల రామకృష్ణారెడ్డి, భాస్కర్, శంకర్, నరసింహా,అంకిరెడ్డి, చిన్న నరసింహులు సన్మానించారు.

గోప్యంగా జగనన్న సురక్ష పథకం

విశాలాంధ్ర-అట్లూరు : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందేందుకు నూటికి నూరు శాతం పథకాల అమలు అయ్యేందుకు జగనన్న సురక్ష పథకానికి శ్రీకారం చుట్టారు. అయితే రాష్ట్రమంతా పండుగ వాతావరణంలో జగనన్న సురక్ష పథకం జరుగుతుంటే కడప జిల్లా అట్లూరు మండలంలో అధికారులు ప్రజలకు గానీ ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియాకు తెలపకుండా జగనన్న సురక్ష పథకాన్ని గోప్యంగా ఎవరికీ తెలియకుండా ప్రారంభించడం ఏమిటని మండలంలోని మేధావులు, విద్యార్థి నాయకులు, ప్రజాప్రతినిధులు, మీడియా మిత్రులు ముక్కునవేలువేసుకొని చూస్తున్నారు. ఇప్పటికైనా మండలంలోని ఉన్నతాధికారులు జగనన్న సురక్ష పథకాన్ని గ్రామీణ ప్రాంతాల్లో చదువుకున్న విద్యార్థులకు, ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందని అధికారులపై ఉందని ఇప్పటికైనా అధికారులు పథకాలు గోప్యంగా ఉంచకుండా బహిర్గతంగా పథకాలు ప్రతి ఒక్కరికీ తెలపాల్సిన అవసరం ఉంది. మీడియాకే చెప్పకుండా ఉండడం దుర్మార్గమని మండలంలోని పలువురు చెబుతున్నారు. అట్లూరు 1వ సచివాలయం వద్ద సోమవారం జగనన్న సురక్ష పథకం సమావేశం నిర్వహించి అధికారులు ప్రారంభించారు. అక్కడ ముఖ్యంగా వికలాంగ పింఛన్లు రానివారు, జగనన్న ఇళ్లు రాని వారు తదితరులు అధికారులను ఆ గ్రామస్తులు నిలదీయడంతో అధికారులు నివ్వెరపోయారు.

మార్నింగ్ విజిట్‌లో కమీషనర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరపాలక సంస్థ కమిషనర్ జి. సూర్య సాయి ప్రవీణ్ చంద్ ఐఏఎస్ మార్నింగ్ విసిట్‌లో భాగంగా ఉక్కాయిపల్లి ఓల్డ్ కంపోస్ట్ యాడ్ నందు ఇంజనీరింగ్ విభాగ అధికారులు మరియు శానిటేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. చెత్తను స్వీకరించే వాహనాలు గార్బేజ్ ట్రాన్స్ఫర్ పాయింట్‌ను నందు వే బ్రిడ్జ్ మిషన్‌ను ఏర్పాటు చేశారు. ప్రతి వాహనం తప్పనిసరిగా చెత్త యొక్క బరువు పరిశీలించి డివిజన్ నందు తప్పనిసరిగా 100% చెత్త స్వీకరణ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. క్లాప్ వాహనాల యొక్క వెయిట్‌ని పరిశీలించి ప్రతి ట్రిప్ నందు ఒక టన్ను కంటే తక్కువ లేకుండా చెత్తను స్వీకరించేలా చర్యలు చేపట్టాలని ప్రజలు చెత్తను ఖాళీ స్థలాల నందు డ్రైన్ నందు వెయ్యకుండా తప్పనిసరిగా క్లబ్ వాహనాలకు అందజేయ విధముగా చర్యలు తీసుకోవాల్సిందిగా శానిటేషన్ విభాగ అధికారులకు ఆదేశించారు. తడి మరియు పొడి చెత్త వేరువేరుగా చట్టన స్వీకరించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. కంపోస్ట్ యాడ్ పరిసరాలు గ్రీనరీగా ఉండేలా ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. గంబుషియా ఫిష్‌ల కొరకు ఏర్పాటు చేసినటువంటి ట్యాంక్‌ని పరిశీలిస్తూ ట్యాంక్ యందు తగినంత నీరు ఉండేలా చర్యలు తీసుకోవాలని పలు సూచనలను అధికారులకు ఇచ్చారు.

వ్యాపారవేత్తల సౌకర్యార్థం ఎస్‌బిఐ, ఎస్ఎంఈ సేవలు



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలో ఎస్‌బిఐ నూతనంగా ఏర్పాటు చేసిన తమ ఎస్ఎంఈ బ్రాంచ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్బీఐ కర్నూలు డిప్యూటీ జనరల్ మేనేజర్ లేఖ మీనన్ తెలిపారు. సోమవారం కడప నగరం విజయదుర్గ కాలనీలో ఏర్పాటు చేసిన ఎస్‌బీఐ, నగరజుపేటలోనీ ఎస్‌బిఐ, ఎస్ఎంఈ బ్రాంచ్ లను డిప్యూటి జనరల్ మేనేజర్ లేఖ మీనన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ బ్యాంకు చిన్న మధ్యతరహా వ్యాపారవేత్తలు రోజువారి లావాదేవీల నిర్వహణ కోసం ఈ బ్రాంచ్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేశామన్నా రు. ఇప్పటివరకు ఇతర బ్రాంచ్‌లలో తమ కార్యకలాపాలు కొనసాగించేందుకు వ్యాపారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని నూతన బ్రాంచ్‌ను ప్రారంభించామన్నారు. వ్యాపారులు రుణాలు మొదలుకొని ఇతర ఏ కార్యకలాపాలనైనా నిర్వహణకుగాను నూతన బ్రాంచ్‌లో సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని ఆమె సూచించారు. వ్యాపారవేత్తలు ఈ అవకాశా న్ని సద్వినియోగం చేసుకుని సత్వర సేవలు పొందాలన్నారు. అనంతరం చీఫ్ మేనేజర్ అమర్, రీజినల్ మేనేజర్ బీఎంవీఎల్ నారాయణరావులు నూతన బ్రాంచ్‌లో అందించే సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎస్బీఐ అధికారులు, సిబ్బంది, వ్యాపారవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

బలపనూరులో జగనన్న సురక్ష

విశాలాంధ్ర-పులివెందుల: సింహాద్రిపురం మండలం బలపనూరులో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి నాగలింగాచారి, ఎంపీడీఓ కృష్ణమూర్తి మాట్లాడుతూ అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందాలన్నదే ప్రభు త్వం ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సుమారు 11రకాల సేవలను ఉచితంగా ప్రజలకు అందిస్తుందన్నారు. అర్హత ఉండి సంక్షేమ పథకాలు పొందని వారిని విచారించి వారికి కూడా ప్రభుత్వ పథకాలు అందజేయడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశమ న్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మార్కెట్‌యార్డు చైర్మన్ వెన్నపూస రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ దివంగతనే, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి ఎన్‌టి రామారావు మండల వ్యవస్థ తీసుకొస్తే గ్రామీణుల కు కూడా సేవలు అందుబాటులో ఉండాలన్న ఓ మంచి ఆలోచనతో గ్రామ, వార్డు వ్యవస్థకు ముఖ్యమంత్రి జగన్ నాంది పలికారన్నారు. ఈ వ్యవస్థలు ఆశించిన ఫలితాలను అందించాయ న్నారు. కార్యక్రమంలో గృహ సారథుల కన్వీనరు భాస్కర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబ ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మండలం లింగాపురం డాక్టర్ ఎంవీఆర్ జర్న లిస్టు కాలనీ సమీ పంలో వెలసిన శ్రీ షిరిడి సాయిబాబా మంది రంలో గురుపౌర్ణమి సంధర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం గురుపౌర్ణమి సంధర్భంగా శ్రీషిరిడి సాయి బాబా మందిరంలో ఉదయం 5:15 నిమిషాలకు శ్రీషిరిడి సాయిబాబా వారికి కాకడ హారతి, 6గంటల కు సుప్రభాత సేవ, 7గంటలకు అభిషేకములు, 8:30కు సామూహిక సాయి సత్యవ్రతములు, విరాట్ సాయిస్తోత్రము పఠనము మరియు బాబా వారి నిత్య ప్రార్థన పఠనము మధ్యాహ్నం హారతి, మధ్యా హ్నం 1గంటకు శ్రీ షిరిడి సాయిబాబా వారి ఊరేగింపు కార్యక్ర మాలు ఘనంగా నిర్వహించినట్లు సాయిసేవక్ సి. సోమశేఖర్ రెడ్డి తెలిపారు. మధ్యాహ్నం భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.

వైభవంగా గురుపౌర్ణమి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : మండలంలో సోమవారం గురుపౌర్ణమి కావడంతో అన్ని ప్రధాన దేవాలయాల్లో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా ఒంటిమిట్ట మండలంలోని కోదండ రామాలయం, కొండమాచుపల్లెలోని సాయిబాబా దేవాల యం, ఒంటిమిట్టలోని సాయిబాబా దేవాలయం, ఒంటిమిట్టలోని కాశీ విశ్వేశ్వర దేవాల యం నందు గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామునే స్వామి వారికి అన్ని దేవాలయాల్లో అభిషేకాలు నిర్వహించి పూలమాలలతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కోదండరామాలయంలో సీతారాములకు కల్యాణ మండపం నందు వైభవంగా వేదమంత్రాల మధ్య కల్యాణం నిర్వహించారు.ఈ కల్యాణాన్ని తిలకించేందుకు ఒంటిమిట్ట మండలం, జిల్లా వ్యాప్తంగా భక్తులు వచ్చి కనులారా వీక్షించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు నామాల వెంకట సుబ్బయ్య, నామాల వెంకటయ్య, మామిళ్ల శ్రీహరి, బి.రమణ, బి.వెంకటరమణ, బి.చంద్ర, ఏఎస్ ప్రసాద్, ఎ.వెంకటసుబ్బయ్య, కనకయ్య, జింకా పుల్లయ్య, టీటీడీ డిప్యూటీ ఈఓ నటేష్‌బాబు, వేదపండితులు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర



అన్నమయ్య జిల్లా

నిధులు ఇవ్వమంటే సర్పంచులని అరెస్టు చేస్తారా...?

ఈ చర్య అత్యంత దారుణం తీవ్రంగా ఖండిస్తున్నాం-పూలు కుంట సర్పంచ్ పార్థసారధి రెడ్డి

విశాలాంధ్ర-గాలివీడు: మా నిధులు మాకు ఇవ్వమని అడిగితే సర్పంచులను అరెస్టు చేస్తారా అని ఆంధ్రప్రదేశ్ సర్పంచ్‌ల సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి పూలకుంట సర్పంచ్ పార్థసారధి రెడ్డి ప్రభుత్వ నిర్వాహకాన్ని దుయ్యబట్టారు. ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం 2019-2022 వ ఆర్థిక సంవత్సరాలకు14,15 వ ఆర్థిక సంఘం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 12918 గ్రామ పంచాయతీలకు పంపిన రూ.8660 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం సర్పంచుల సంతకం లేకుండా దొంగలించి దారి మళ్లించి తన సొంత పథకాలకు సొంత అవసరాలకు వాడుకున్నదని విమర్శించారు. ఈ నిధులు మరియు 2022-23 ఆర్థిక సంవత్సరానికి 15వ ఆర్థిక సంఘం ద్వారా కేంద్రం పంపిన రూ.2010 కోట్లు మరియు 2023-24 ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రావలసిన రూ.2020 కోట్లు మొత్తం కలిపి రూ.12690 కోట్ల రూపాయలు మా సర్పంచుల ఖాతాలో జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సర్పంచులకు, ఎంపిటిసి లకు గౌరవ వేతనం నెలకు 15 వేల రూపాయలు ఇవ్వాలని, గ్రామ సచివాలయాలను, గ్రామ వాలంటీర్లను పంచాయితీల ఆధీనంలోకి తీసుకురావాలని కోరారు. సర్పంచులు రాజకీయాలకతీతంగా తాడేపల్లిలోని పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం దగ్గరికి వచ్చి కమిషనర్ ని కలుస్తామంటే అరెస్టు చేస్తారా... ? ఈ చర్య అత్యంత దారుణం అని పేర్కొన్నారు. మా నిధులను సర్పంచుల ఖాతాలో జమ చేసేంతవరకు రాజీలేని పోరాటాన్ని కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

జగనన్న సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి: వైస్ ఎంపిపి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రవేశపెట్టి అమలు చేస్తున్న జగనన్న సురక్ష పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో సోమవారం రాఘవరాజుపురం గ్రామపంచాయతీలోని గ్రామ సచివాలయం పరిధిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన పథకాలు సాంకేతిక కారణాల వలన అందని వారికి జగనన్న సురక్ష పథకం ద్వారా పథకాలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో 11 రకాల సర్టిఫికెట్స్ ఉచితంగా లబ్ధిదారులకు నేరుగా అందిస్తున్నామన్నారు. పథకాలు మంజూరులో దళారుల ప్రమేయం లేకుండా ఏ రాజకీయ నాయకుని సిఫారసు లేకుండా సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందే విధంగా రూపకల్పన చేశామన్నారు. ఎంపిడిఓ జాషువా, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కామేశ్వరరావు, డిప్యూటీ తాసిల్దారు అమరేశ్వరి, సర్పంచి ఆర్‌వి రమణ, పంచాయతీ సెక్రెటరీ మహేష్, విఆర్ఓ నిరంజన్, గ్రామ సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు, గృహసారధులు, వాలంటీర్లు తదితరులు జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు.

షికారుపాలెంలో కార్యకర్త కుమారుని జన్మదిన వేడుకల్లో చమర్తి

విశాలాంధ్ర - రాయచోటి : వీరబల్లి మండలం తాటిగుంటపల్లె గ్రామ పంచాయితీలోని షికారుపాలెం కు చెందిన టిడిపి కార్యకర్త ఉమర్, అయిషా దంపతుల కుమారుడు ఆశిక్ నాయక్ మొదటి జన్మదిన వేడుకలకు వారి ఆహ్వానం మేరకు సోమవారం టిడిపి రాజంపేట సీనియర్ నాయకులు, ప్రముఖ విద్యావేత్త చమర్తి జగన్ రాజు హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఉమర్ కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, టిడిపి కార్యకర్తలు పెద్దఎత్తున బాణా సంచాపేల్చి జగన్ రాజుకి ఘన స్వాగతం పలికారు. అనంతరం జగన్ రాజు ఆశిక్ నాయక్ జన్మదిన వేడుకలల్లో పాల్గొని ఆశిక్ నాయక్ తో కలిసి బర్త్ డే కేక్ ను కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించి దీవించారు. ఈ సందర్భంగా టిడిపి కార్యకర్త ఉమర్ తన కుటుంబ సభ్యులు, గ్రామస్థులతో కలిసి జగన్ రాజు గారిని భారీ గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాటిగుంటపల్లి టిడిపి గ్రామ అధ్యక్షుడు భాస్కర్ రాజు, రాచకొండ, బాయప్ప, యూసఫ్, బంగారి, జయపతి, రాంప్రసాద్ నాయుడు, నందకుమార్ నాయుడు, బాబు, సుధాకర్, ఆంజనేయులు, ఆంజనేయుల రెడ్డి, మహేష్ తోపాటు పలువురు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

సోమశిల వెనక జలాలు, వెలిగల్లు రిజర్వాయర్‌లో చేపల వేట నిషేధం

జిల్లా మత్స్యశాఖ అధికారిణి

విశాలాంధ్ర- రాయచోటి : జిల్లాలోని సోమశిల వెనక జలాలు మరియు వెలిగల్లు రిజర్వాయర్‌లో చేపల వేట నిషేధం విధించి ఉన్న నేపథ్యంలో ఎవరు చేపలు పట్టినా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా మత్స్యశాఖ అధికారిణి సుష్మిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోమశిల వెనక జలాలు మరియు వెలిగల్లు రిజర్వాయర్, పరివాహక ప్రాంతముల యందు జూలై 1నుండి ఆగస్టు 1వతేదీ వరకు చేపల వేట నిషేధమన్నారు. చట్టవ్యతిరేకంగా చేపలు పట్టడం చేస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు అభినందన సభ

విశాలాంధ్ర - రాయచోటి : రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం నాడు కళాశాలలో పాలిటెక్నిక్ కోర్సు నందు సివిల్, మెకానికల్ , ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ విభాగాలలో ప్రతిభ కనబరిచి ఈసెట్ ప్రవేశ పరీక్షలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించి ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ సివిల్ ఇంజనీరింగ్ విభాగం నుండి బి.ప్రకాష్ రాయల్ రాష్ట్రస్థాయిలో 68వ ర్యాంకు, ఎలక్ట్రికల్ విభాగం నుండి ఎస్.ఖాజా మొహిద్దీన్ రాష్ట్రస్థాయిలో 560 వ ర్యాంకు మరియు ఇతర విభాగాల నుండి 15 మంది విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించి యూనివర్సిటీలలో ఉన్నత విద్య అభ్యసించడానికి అర్హత సాధించారని తెలియజేశారు. ఈ కళాశాలలో పాలిటెక్నిక్ విద్యార్థుల కోసం రెండవ సంవత్సరం నుండి ఈసెట్ ప్రవేశ పరీక్ష కోసం ప్రత్యేక శిక్షణ కల్పిస్తున్నామని, కమ్యూనికేషన్ స్కిల్స్, అర్థమెటిక్ రీజనింగ్ వంటి అంశాలపై అవగాహన కల్పిస్తూ విద్యార్థినీ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపరుస్తున్నామని వివరించారు. పాలిటెక్నిక్ తృతీయ సంవత్సరం ఫలితాలలో అత్యధిక శాతం మార్కులు సాధించిన వారిని మరియు తల్లిదండ్రులను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. కళాశాలలో అర్హత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు 100% ఉద్యోగ అవకాశం కల్పిస్తామని భరోసానిచ్చారు. ఈ ఫలితాల సాధనలో భాగమైన అధ్యాపకులను, విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.బాలాజీ వివిధ విభాగాధిపతులు,విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా గజ్జల సీన్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పీలేరు : పీలేరు నియోజకవర్గంలోని కె.వి పల్లి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, యూత్ కన్వీనర్ గజ్జల సీన్ రెడ్డి (యంగ్ డైనమిక్ స్టార్)జన్మదిన వేడుకలను వైకాపా నాయకులు,శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు మాట్లాడుతూ ఆపద వచ్చి తన దగ్గరకు వెళితే సహాయం చేసే ఏకైక వ్యక్తి గజ్జల సీన్ రెడ్డి అని కొనియాడారు. కేవి పల్లి మండలంలో వైకాపా బలోపేతానికి మండల అభివృద్ధికి గజ్జల సీన్ రెడ్డి చేస్తున్న సేవలు అమోఘమని వైకాపా నాయకులు పేర్కొన్నారు.

నిమ్మనపల్లి ఎంఈఓగా ఆర్ పద్మావతి

విశాలాంధ్ర-నిమ్మనపల్లె: నిమ్మనపల్లె మండల విద్యాశాఖ అధికారి-1 గా ఎం.ఆర్. పద్మావతి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న ఎంఈఓ రాజగోపాల్ మదనపల్లెకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో తిరుపతి జిల్లా, శ్రీకాళహస్తి మండలం పానగల్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎంగా పనిచేస్తున్న ఎం.ఆర్.పద్మావతి బదిలీ పై నిమ్మనపల్లెకు వచ్చారు. ఆమె గతంలో మదనపల్లి బాలికోన్నత ఉన్నత పాఠశాల హెచ్ఎంగాను పనిచేశారు. ఎంఈఓ-2గా నారాయణ ఇటీవలే బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంఈఓ కు ఎస్టియు ఉపాధ్యాయ సంఘ ఉపాధ్యాయులు శ్రీనివాసులు రెడ్డి, గురుమూర్తి, మధుసూదన్, మదనపల్లి ఇన్చార్జి ఎంఈఓ-1 ప్రభాకర్ రెడ్డి, సీఆర్పీలు సుధాకర, పద్మనాభం, మంజుల, స్వాతి, ఎంఐఎస్ కోఆర్డినేటర్ నరసింహులు, ఎంఆర్సి సిబ్బంది సౌజన్య, పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎంఈఓ పద్మావతి మాట్లాడుతూ మండలంలో విద్యాభివృద్ధికి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

మండల విద్యాశాఖ అధికారి 1 రమాదేవి బాధ్యతలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సంబేపల్లి మండల విద్యాశాఖ అధికారి 1గా రమాదేవి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఆమె రాయచోటి డైట్ కళాశాలలో బయాలజీ లెక్చరర్ గా పనిచేస్తూ సంబేపల్లి మండల విద్యాశాఖ అధికారిగా బదిలీ అయినట్లు తెలిపారు. గతంలో రాయచోటి మండల విద్యాశాఖ అధికారిగా కొన్ని రోజులు బాధ్యతలు నిర్వర్తించినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా పెద్ద జంగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆమెకు శాలువా కప్పి సన్మానం చేశారు.

ఎన్‌సిడి-సిడి సర్వే వంద శాతం పూర్తి కావాలి:కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటి : ఎన్ సిడి-సిడి సర్వే వంద శాతం పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ మెడికల్ ఆఫీసర్లను ఆదేశించారు..సోమవారం కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో మెడికల్ ఆఫీసర్లతో ఎన్ సిడి-సిడి సర్వే, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్, అనిమిక్ టెస్టింగ్, డెంగ్యూ, మలేరియా, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రతి ఇంటింటికి వెళ్లి ఆ కుటుంబంలోని సభ్యుల ఆరోగ్య స్థితి గతులు సంపూర్ణంగా తెలుసు కొని ప్రతి ఒక్కరికి ఒక హెల్త్ ఐడిని క్రియేట్ చేయాలని ఇందుకు సంబంధించి జరుగుతున్న ఎన్ సిడి-సీడీ సర్వేను పగడ్బందీగా వంద శాతం పూర్తి చేయాలన్నారు. ఈ విషయంలో మెడికల్ ఆఫీసర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. పతిరోజు ఏఎన్ఎం ద్వారా వారు అందించిన వైద్య సేవలను సంబంధిత యాప్ నందు అప్లోడ్ చేయాలని 100 శాతం జిల్లాలో అమలవుతున్న అన్ని రకాల వైద్య సేవలు యాప్ లందు అప్లోడ్ చేసి జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచేందుకు మెడికల్ ఆఫీసర్లు కృషి చేయాలన్నారు. రక్తహీనతతో బాధపడుతున్న వారిని గుర్తించి ఎప్పటికప్పుడు రక్తపరీక్షలు నిర్వహించి అనీమియా నివారణకు కృషి చేయాలన్నారు. ఇంటి వద్దకే వైద్య సేవలు - ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ కార్యక్రమంలో భాగంగా డయాబెటిస్ హైపర్ టెన్షన్ రోగులకు తరచూ వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. అతిసార వ్యాధి నివారణకు చర్యలు చేపట్టాలని చిన్నపిల్లలకు విరోచనాలు అవుతున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆశ, ఏఎన్ఎం, ఆరోగ్య కార్యకర్తలు తల్లులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి పీహెచ్సీలో ఇన్స్టిట్యూషనల్ డెలివరీలు తప్పక నిర్వహించాలన్నారు. పీహెచ్సీలలో మెడికల్ ఆఫీసర్, ఏఎన్ఎం, నర్సులు, సిబ్బంది ఉన్నారని ఇకనుంచి పీహెచ్సీలలో తప్పక నార్మల్ డెలివరీలు జరిగేటట్లు చూడాలన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో టిబి కేసులకు సంబంధించి ఏఎన్ఎం వారీగా రిపోర్టు పంపాలన్నారు. ల్యాబ్ టెక్నీషియన్లు అందుబాటులో ఉండి ప్రజలకు అవసరమైన పరీక్షలు ఎప్పటికప్పుడు నిర్వహించాలన్నారు. ప్రతి సచివాలయంలో ఉన్న మందుల వివరాలు ప్రజలకు తెలిసే విధంగా నోటీసు బోర్డు నందు డిస్ప్లే చేయించాలన్నారు. ఆరోగ్యశ్రీ రెఫరల్ కేసులకు సంబంధించి రిజిస్టర్లో నమోదు చేసి డేటా ఆన్లైన్లో అప్లోడ్ చేయాలన్నారు. మెడికల్ ఆఫీసర్లు వైద్యానికి సంబంధించిన ప్రతి రిజిస్టర్ పక్కాగా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వివిధ అంశాలలో సమీక్షించి పలు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండయ్య, మెడికల్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ కార్యాలయంలో వసతులు లేక దరఖాస్తుదారుల ఇబ్బందులు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: నియోజకవర్గ అసెంబ్లీ కేంద్రం కోడూరు టౌన్‌లో హెడ్ పోస్టాఫీస్ ప్రాంగణంలో విజయవాడ పాస్ పోర్ట్ హెడ్ఆఫీస్ ఆధ్వర్యంలో ఏర్పాటయిన పాస్‌పోర్ట్ కార్యాలయంలో వసతులు లేక పాస్‌పోర్ట్‌కు దరఖాస్తు చేసుకోవడానికి వచ్చినవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం నాడు మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు విద్యుత్తు సౌకర్యం లేకపోవడంతో పెద్దల దగ్గర నుండి చిన్నపిల్లల వరకు తీవ్ర వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పాస్ పోర్ట్ దరఖాస్తులు ద్వారా కోడూరు పాస్ పోర్ట్ కార్యాలయానికి అధిక ఆదాయం వస్తున్నప్పటికీ వసతులు కల్పించడంలో విజయవాడ పాస్ పోర్ట్ హెడ్ ఆఫీస్ అధికారులు శ్రద్ధ చూపడంలేదని దరఖాస్తు దారులు విమర్శిస్తున్నారు. విద్యుత్తు సరఫరా ఆటకం కలిగినపుడే పాస్ పోర్ట్ దరఖాస్తులు నమోదు చేయడానికి ఇన్వెటర్ బ్యాటరి సౌకర్యం కల్పిస్తే ఇబ్బందులు తగ్గుతాయని దరఖాస్తుదారులు విజయవాడ పాస్ పోర్ట్ కార్యాలయంలోని అధికారులను కోరుతున్నారు. పాస్ పోర్ట్ కార్యాలయం వద్ద కూర్చోవడానికి కుర్చీలు, వర్షం వస్తే ఉండడానికి షెల్టర్ సౌకర్యాలు కల్పించాలని పాస్ పోర్ట్ దరఖాస్తుదారులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా విజయవాడ పాస్ పోర్ట్ హెడ్ ఆఫీస్ అధికారులు స్పందించి రైల్వేకోడూరు పాస్ పోర్ట్ కార్యాలయానికి ఇన్వెటర్ బ్యాటరి సౌకర్యం, షెల్టర్ సౌకర్యం, కుర్చీలు ఏర్పాటు చేసి ఇబ్బందులు తొలగించాలని పాస్ పోర్ట్ దరఖాస్తుదారులు డిమాండ్ చేస్తున్నారు.

గడప గడపకు సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయం: ఎమ్మెల్యే నవాజ్ భాష

విశాలాంధ్ర-నిమ్మనపల్లె : వైయస్ఆర్సీపీ ప్రభుత్వంలో గత నాలుగు సంవత్సరాలగా గడపగడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్ భాష అన్నారు. సోమవారం రెడ్డివారిపల్లి పంచాయితీలోని పిట్టావండ్లపల్లి, వడ్డీ పల్లె, తదితర గ్రామాల్లో సర్పంచు నూతనకాల్వ రెడ్డమ్మ, వైఎస్ఆర్సిపి నాయకుడు నరేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఎంపీపీ నరసింహులు, సింగిల్ విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్ రెడ్డి, ఆర్బికే చైర్మన్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ రామమోహన్ రెడ్డి, వైయస్సార్సీపి మండల ఇన్చార్జి గారబురుజు రమణారెడ్డి లతో కలిసి ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించారు. ప్రభుత్వం గత నాలుగేళ్లుగా అందించిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరించే బుక్ లెట్ ను లబ్ధిదారులకు అందించి, సంక్షేమ పథకాల ద్వారా పొందిన సాయాన్ని వివరించారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా? అధికారుల పనితీరు ఎలా ఉంది? సమస్యలు ఏమైనా ఉంటే చెప్పాలంటూ ఎమ్మెల్యే స్థానికులను అడిగారు. గ్రామాల్లో అవసరమైన రోడ్లు, సిమెంట్ రోడ్లు, మురుగునీటి కాలువల నిర్మాణం, త్రాగునీటి కొళాయిలు ఏర్పాటు, పింఛన్లు, వికలాంగ పింఛన్లు, రేషన్ కార్డుల మంజూరు, రెవిన్యూ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి ప్రజలు తెచ్చారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు అక్కడికక్కడే ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశా ఎట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం గత నాలుగు ఏళ్లుగా రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని, ఎక్కడికి వెళ్లినా బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. అనుక్షణం ప్రజల కోసం పనిచేస్తున్న వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ప్రజలు మరోసారి అధికారం చేపట్టేలా ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సుబ్రమణ్యం, చంద్రాయుడు వైఎస్ఆర్సిపి నాయకులు హరిబాబు, రామచంద్ర, రమణ ,వెంకటరమణారెడ్డి, శ్రీరాములు, కృష్ణమూర్తి, దుర్గాప్రసాద్ విజయ్ కుమార్ రెడ్డి శశిధర్ రెడ్డి,డిప్యూటీ తాసిల్దార్ సిరాజుద్దీన్, ఏఈలు హరినాద్ రెడ్డి వసంత కుమార్ రెడ్డి అమర్నాథ్ పాల్గొన్నారు.

ధరలు అదుపుచేయలేని ప్రభుత్వం దిగిపోవాలి:సిపిఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించలేని ప్రభుత్వం తక్షణం దిగిపోవాలని చిట్వేల్ సిపిఐ మండల కార్యదర్శి తిప్పన ప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం చిట్వేల్ మండల కేంద్రంలో పాత్రికేయులు సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూరగాయల ధరలను చూసి నిరుపేదలు ఆందోళన చెందుతున్నారన్నారు. వినియోగదారులు తీవ్ర ఆర్థిక భారాన్ని ఎదుర్కొంటున్నారన్నారు. కూరగాయల వ్యాపారులు కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారన్నారు. టమోటా పచ్చిమిరపకాయల ధరలు 100 రూపాయలు దాటిపోనున్నాయన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు కూరగాయలు కొనలేక గంజి కాంచుకుని తాగే దుస్థితికి వచ్చిందన్నారు. ధరలు తగ్గించకుంటే సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కొరముట్ల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం పూర్వజన్మ సుకృతం:మేడా పెద్దబాబు

విశాలాంధ్ర-నందలూరు :: శ్రీ సౌమ్యనాథస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా నేడు కళ్యాణ మహోత్సవం తొలిసారిగా టిటిడి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరగనున్నది. ఈ సందర్భంగా దాసరి గడ్డ నడివీదిలోని గంగమ్మ దగ్గర రాజంపేట యువ నాయకుడు మేడా విజయ శేఖర్ రెడ్డి (పెద్దబాబు) ఆధ్వర్యంలో గొప్ప అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరుగుతోంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారి సన్నిధిలో అన్నదాన కార్యక్రమం జరపడం ఎంతో సంతోషంగా వుందని, అన్నదాన కార్యక్రమం నిర్వహించడం పూర్వజన్మ సుకృతమని, భక్తులు కళ్యాణ మహోత్సవానికి విరివిగా పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులవ్వాలని కోరారు.

సూర్యచంద్ర వాహనాలలో శ్రీ సౌమ్యనాథుడు

నేడు స్వామివారి కళ్యాణోత్సవం

విశాలాంధ్ర-నందలూరు :: నంద లూరు శ్రీ సౌమ్యనాథస్వామి ఆలయం నందు జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం సూర్యచంద్ర వాహనా లలో స్వామివారు ఊరేగడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు విరి విగా పాల్గొనడం జరిగింది. టిటిడి వారు ఏర్పాటు చేసిన కోలాటం తదితర కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం ఎంతో సందడిగా వుంటూ గోవింద నామస్మరణలతో స్వామి వారి ఊరేగింపు జరిగింది. నేడు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ సౌమ్యనాథస్వామి కళ్యా ణోత్సవం జరగనుంది. కళ్యాణ మహోత్స వానికి జిల్లా నలుమూలల నుండి భక్తులు విచ్చేయడం జరుగుతుం దని, భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా తగు జాగ్రత్తలు నిర్వహించామని టిటిడి డిప్యూటి ఈవో నటేష్ బాబు తెలిపారు.

తైక్వాండూలో పథకాల పంట

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఈ నెల 01, 02వ తేదీలలో తిరుపతి సరస్వతి శిశు విద్యా మందిర్ ఇండోర్ హాల్ నందు జూనియర్ 40వ రాష్ట్ర స్థాయి తైక్వాండూ క్యూరిగి, 13వ పూంసే జూనియర్ తైక్వాండూ పోటీలు స్టేట్ ప్రెసిడెంట్ హర్షవర్ధన్ ప్రసాద్ నాయుడు, రాష్ట్ర చైర్మెన్ నాగూరు బాబు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి. ఈ పోటీలలో కడప ఉమ్మడి జిల్లా, రాయచోటికి చెందిన సింగర బ్రదర్స్ తైక్వాండూ అకాడమీ క్రీడాకారులు చుక్కా సాయికుమార్ అండర్ 63వ కేజీల విభాగంలో బంగారు పథకం, కె. రెడ్డియ్య, అండర్ 59వ కేజీల విభాగంలో వెండి పథకం, యం. సాయి కార్తిక్, ఓవర్ 78 కేజీల విభాగంలో వెండి పథకం, కె.రెడ్డి మల్లేష్ పూంసే వ్యక్తిగత విభాగంలో రజత పథకం, ఆర్. ఉజ్వల్ 5వ స్థానంలో పథకాలు సాధించారని మాస్టర్ సింగర సాంబశివయ్య తెలిపారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష క్రీడాకారులను అభినందించడమే కాకుండా భవి ష్యత్తులో అత్యుత్తమ ప్రతిభచాటి అన్నమయ్య జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించిపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీని యర్ ఇన్ స్ట్రక్చర్ నందీష్, అన్నమయ్య జిల్లా డియస్‌డిఓ షఫీ పాల్గొన్నారు.

టిడిపిలోకి కొనసాగుతున్న వలసలు



విశాలాంధ్ర-పీలేరు: కలికిరి పీలేరు నియోజకవర్గ పరిధిలో తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రోజురోజుకు తెలుగుదేశం పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయి. ఆక్రమంలోనే రాష్ట్రంలో వైసీపీ నాయకుల అరాచకాలు, ఆగడాలు, టీడీపీ నాయకుల, కార్యకర్తలపై దాడులు దౌర్జన్యాలు పెరిగిపోతు ఉండడంతో ముఖ్య మంత్రితోపాటు వైసీపీ మంత్రులు కూడా వారివారి నియోజక వర్గాల్లో ప్రజా వ్యతిరేకతను చవి చూడాల్సి వస్తుందని తెలుస్తుంది.తాజాగా పీలేరుని యోజక వర్గవర్గం కలికిరి మండలం కోటాల గ్రామంలో టీడీపీ జాతీయనేత నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కోటాల చేరుకోవడంతో మేళతాళాలతో, బాజా భజంత్రీలతో, బాణా సంచాలుపేల్చి, మహిళలు హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు.టీడీపీ రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు, కోటాల మాజీ సర్పంచ్ కోసునూరి చంద్రశేఖర్ సారథ్యంలో కోటాల గ్రామస్తులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కొటాల గ్రామంలో పలు కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈకార్యక్రమంలో కలికిరి సర్పంచ్ ప్రతాప్ రెడ్డి మండల అధ్యక్షులు నిజాముద్దీన్,యర్రం రెడ్డి,మల్ రెడ్డి,వర్మ , మాలతి, అగస్త్రీశ్వర, తదితరులుపాల్గొన్నారు.

ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



విశాలాంధ్ర- బి.కొత్తకోట: బి. కొత్తకోటలో సాయిబాబా మందిరంలో సోమవారం గురు పౌర్ణమి ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా బాబా మందిర కమిటీ ఆధ్వర్యంలో షిరిడి సాయిబాబాకు ప్రత్యేక పూజలు, అలంక రణ, దత్తాత్రేయునికి పుష్పాభిషేకం మరియు బాబావారికి విభూతి అభిషేకం భక్తులుచే నిర్వహించారు. ఈ గురు పౌర్ణమి పూజలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అజయ్ రెడ్డి జన్మదినం సందర్భంగా రక్తదానం

విశాలాంధ్ర-సుండుపల్లె : అజయ్ రెడ్డి అభిమాన సంఘం ఆధ్వర్యంలో శారదా స్కూల్లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో అజయ్ రెడ్డి అభిమానులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సుండుపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాలలో వైద్యం నిమిత్తం ఆసుపత్రికి వచ్చిన వారికి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం అజయ్ రెడ్డి తల్లి మాజీ జెడ్పిటిసి యరపురెడ్డి జయమ్మ, మిన్నమరెడ్డి గంగిరెడ్డి, వైస్ ఎంపీపీ కదిరిచేని రెడ్డమ్మ, మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ రామకృష్ణారెడ్డి, జిల్లా అధికారి ధన, డాక్టర్ సయ్యద్ అహ్మద్, సర్పంచ్ రామా జయచంద్ర, మాజీ ఎంపీటీసీ చంద్రనాయక్, మాజీ ఎంపీటీసీ శకుంతలమ్మ వైకాపా నాయకులు గంగరాజు, శివారెడ్డి తదితరులు కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చెన్నం శెట్టిపల్లి గ్రామస్తులు తోట రవీంద్ర, చేనం శెట్టి రమణ, రామాంజులు, ప్రజా సంఘాల నాయకులు పల్లం నాగేంద్ర, మైనార్టీ నాయకులు సయ్యద్ మస్తాన్, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు అరుణ్ కుమార్ నాయుడు, వ్యాయామధ్యాపకుడు నాగార్జున, భగీరథ రెడ్డి, బాబు రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మధుసూదన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మేస్త్రి బాల మునెయ్య భౌతికకాయానికి సుగవాసి నివాళులు

విశాలాంధ్ర - రాయచోటి : పాత రాయచోటి ఫిల్టర్ వీధిలో నివసిస్తున్న మేస్త్రి బాలమునెయ్య అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు వెళ్లి భౌతికకాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

గ్రీవెన్ సెల్ అర్జీదారులకు అన్నదానం

విశాలాంధ్ర - రాయచోటి : ప్రతి సోమవారం నాడు జిల్లా కేంద్రమైన రాయచోటిలోని జిల్లా కలెక్టరేట్, ఎస్పీ కార్యాల యాలకు వచ్చే గ్రీవెన్ సెల్ అర్జీదారులు, ప్రజలకు ఎంఎల్ఏ ఆధ్వర్యంలో చేపట్టిన అన్నదాన కార్యక్రమం నేటితో 26వ వారానికి చేరుకుంది. వారం వారం ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో, దాతల సౌజన్యంతో గ్రీవెన్ సెల్ రోజున జిల్లావ్యాప్తంగా వచ్చే ప్రజలకు రుచికరమైన,నాణ్యమైన భోజనాన్ని ఉచితంగా అందిస్తుండడం హర్షణీయం, ఆదర్శనీయమంటూ అభినందిస్తున్నారు.మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తబ్రేజ్, యూసుఫ్, మహమ్మద్ హుసేన్,ఇస్లాం ఖాన్, ఖాజా, ముక్తదీర్, సమీర్ పాల్గొన్నారు.

నాలుగు ఆటోలు ఢీ - మహిళ మృతి - మరో 8 మందికి గాయాలు

విశాలాంధ్ర-రామాపురం: కర్నూలు - చిత్తూరు40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం కసిరెడ్డి గారి పల్లి పంచాయతీ కొత్త రోడ్డు నారాయణపురం సమీపంలోని సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నాలుగు ఆటో ఢీకొని సైయ్యద్ జయనాబి (58) అనే మహిళ మృతి చెందగా మరో 8 మందికి తీవ్ర గాయాలు అయినట్లు ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. పోలీసులు కథనం మేరకు వివరాలు ఎలా ఉన్నాయి. గువ్వల చెరువు చెందిన ఎస్. షా బియన్. ఎస్ జయనాని. రహమతున్. మున్ని. పాలెం రమణ. సాంబశివయ్య. రామచంద్ర. చిన్న రెడ్డెయ్యలు రామాపురంనకు వెళుతుండగా మార్గమధ్యంలోకి కొత్త రోడ్డు నారయణపురం సమీపానికి రాగానే ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొనడంతో 9మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. సంఘటన స్థలానికి రామపురం పోలీసులు చేరుకొని చికిత్స నిమిత్తం 108 వాహనంలో కడప రిమ్స్ తరలించి చికిత్స పొందుతూ ఒక మహిళ ఎస్ జయనాభి మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మిగిలిన వారు చికిత్స పొందుతున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు.

మిట్స్‌లో ఎన్సిసి సదస్సు

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ లో నందు యెన్.సి.సి విభాగము వారు "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" భాగంగా 10 రోజుల పాటు దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుంచి సుమారు 600 మంది యెన్.సి.సి క్యాడెట్స్ కు సదస్సును విజ్ఞాన్ ఇంజనీరింగ్ కాలేజీ, వడ్లమూడి, గుంటూరు లో సమావేశాన్ని ఏర్పాటుచేసినారు. ఈ కార్యక్రమం లో మిట్స్ ఇంజనీరింగ్ కలశాల నుంచి 5 మంది క్యాడెట్స్ పాల్గొన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. ఇందులో భాగంగా డి. వెంకట వంశి, కే. కమలేష్, బి. శ్రావణి, పి. కార్తీక్ మరియు లోకేష్ లు 10 రోజుల పాటు ఈ క్యాంపు లో పాల్గొన్నట్లు ఆయన అన్నారు. జాతీయ సమైక్యత స్ఫూర్తిని క్యాడెట్స్ లో ప్రోత్సహించడానికి మరియు వివిధ రాష్ట్రాల సంస్కృతులను క్యాడెట్స్ తెలిసేలా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసినట్లు ఆయన అన్నారు. ముఖ్యంగా ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ అనేది భారత ప్రభుత్వంచే ప్రారంభించబడిన సమర్థవంతమైన పథకం అని అన్నారు. అన్ని రాష్ట్రాల క్యాడెట్స్ ల మధ్య దీర్ఘకాలిక బంధాన్ని ఏర్పరచాడనికి ఈ కార్యకమాన్ని ఏర్పాటుచేసినట్లు ఆయన అన్నారు. యెన్.సి.సి క్యాడెట్స్ ను కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, యెన్.సి.సి లెఫ్ట్ నెంట్ డాక్టర్ నవీన్ కుమార్ తదితరులు అభినందనలు తెలియజేసారు.

మాజీ ఎంపీపీని పరామర్శించిన నరసింహారెడ్డి

విశాలాంధ్ర-పెద్దమండెం: మండలంలోని సిద్దవరం పంచాయతీ కోటగుట్ట పల్లి లో గల సిద్దవరము మాజీ ఎంపీటీసీ సుబ్బ రాంరెడ్డి నీ తంబళ్ళపల్లి సీనియర్ నాయకులు చలపల్లి నరసింహా రెడ్డి పరామర్శించారు. ఆయనకు ఇటీవల తిరుపతిలో హార్ట్ సర్జరీ చేసిన విషయం తెలుసుకొని ఆయనను పరామర్శించారు. అతని ఆరోగ్య విషయం పై అన్నివిషయాలను అడిగి విశ్రాంతి చాలా అవసరం అని అన్నారు. ఈ కార్య క్రమంలో తాటి మాకుల పల్లి రమణరెడ్డి రామకృష్ణ రెడ్డి వెలిగల్లు మాధవ సిద్ధ వరం లక్ష్మి నారాయణ మరియు ప్రజలు పాల్గొన్నారు

ఏమైంది నగర పంచాయతీకి?

- ప్రజల సమస్యలు పట్టవా

- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు

విశాలాంధ్ర- బి. కొత్తకోట: బి కొత్తకోట నగర పంచాయతీకి ఏమైందని ప్రజల సమస్యల పట్టవా...అని పలువురు అంటున్నారు. నగర పంచాయతీకి రెగ్యులర్ కమిషనర్ లేకపోవడం ఉన్న అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ప్రజలు సమస్యలపై దృష్టి సారించలేదని పలువురు ఉన్నత అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారు. నగర పంచాయతీకి చెందిన ఆలేటి పల్లి లో గత రెండు సంవత్సరాలుగా తాగునీటి పైపులైన్ పగిలి నీరు వృథాగా పోతున్నాయి. దీంతో గ్రామంలో నీటి కొరత ఏర్పడింది. పైపులైను లీకై కలుషితం నీళ్లు తాగి గ్రామస్తులు జ్వరాలు బారిన పడుతున్నారు. గత రెండు సంవత్సరంగా నగర పంచాయతీ అధికారులకు సచివాలయ సంబంధిత ఇంజనీర్ కు ప్రజలు విన్నవించిన పట్టించుకున్న పాపాన లేదని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన నీటి కుళాయిలు విరిగిపోవడంతో నీరుఎక్కడపడితే అక్కడ వృధాగా పోతున్నాయి. గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన నీటి తొట్టె కొందరు తవ్వేయడంతో ఆ తొట్టి మరమ్మతులు చేయాలని గ్రామస్తులు అనేక సార్లు పంచాయతీ అధికారులకు విన్నవించినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు అంటున్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై గత రెండు సంవత్సరాలుగా అధికారులకు విన్నవించిన పట్టించుకోలేదని ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు.

705/2 సర్వే నెంబరు లో భూమిని పేదల నివాస స్థలాలకు కేటాయించాలి: సిపిఐ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: లక్కిరెడ్డిపల్లి మండలం గ్రామ పరిధిలోని సర్వేనెంబర్ 705/2 లో ఉన్న ప్రభుత్వ భూమిని గత 30 సంవత్సరాల క్రితం ఆర్ఎంపీ డాక్టర్ గా పనిచేస్తున్న సూర్య నారాయణ రెడ్డి పేరుతో రెండు ఎకరాల భూమిని కేటా యించారు ఆయన

స్థానికేతరుడు కావడంతో భూమిని సాగు చేయ కుండా వదిలేసి వెళ్లిపోయారు కానీ ఇప్పుడు కొంతమంది దాన్ని మిగులు భూమిలో కింద చూపించి మదనపల్లిలో తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించారు అప్పటికే ఫిర్యాదులు అందడంతో అధికారులు గుర్తించి ఆ రిజిస్ట్రేషన్ ను రద్దు చేశారు కానీ కొంతమంది పలుకుబడి కలిగిన వ్యక్తులు ఆ భూమిని కొనుగోలు చేశామని పక్కనే ఉన్న వంకను సైతం కబ్జా చేశారు అందులో ప్లాట్లు వేసి అమ్మే ప్రయత్నం చేస్తున్నారని, ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని అర్హులైన పేదలకు నివాస స్థలాలకు కేటాయించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ నాయకులు బత్తుల వెంకటరమణ, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

మూడేళ్ల డిగ్రీ విద్యా విధానాన్ని కొనసాగించాలి

- నాలుగేళ్ల డిగ్రీ విద్యా విధానంపై ఆందోళనలో విద్యార్థులు ,తల్లిదండ్రులు
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శివారెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాష్ట్ర ప్రభుత్వం వచ్చే విద్యా సంవత్సరం నుంచి మూడేళ్ల డిగ్రీ విద్యా విధానానికి బదులు నాలుగేళ్ల డిగ్రీ విద్యా విధానాన్ని అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడాన్ని ఖండిస్తున్నామని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి అన్నారు . డిగ్రీ పాత విద్యా విధానాన్ని కొనసాగించాలని ,""నాలుగేళ్ల డిగ్రీ వద్దు, మూడేళ్ల డిగ్రీ ముద్దు""" అని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేజర్ సబ్జెక్ట్, మైనర్ సబ్జెక్ట్ చేస్తున్నామని చెప్పడాన్ని చూస్తే మూడేళ్ల మేజర్ సబ్జెక్టుల చదివిన విద్యార్థులకు ఉద్యోగాలు లేక ఇబ్బంది పడుతారని మేజర్ సబ్జెక్టు ఒకటి చదవడం వలన ఎవరికి ఉపయోగకరమని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రైవేట్ కళాశాలలో 159 మేజర్ సబ్జెక్టులను ప్రవేశపెడుతూ ప్రభుత్వ కళాశాలలో మాత్రం 82 మేజర్ సబ్జెక్టులు ప్రవేశపెట్టడం చూస్తే రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలను పెంచి పోషిస్తున్నదే తప్ప ప్రభుత్వం విద్యా వ్యవస్థను నాశనం చేయడానికి కంకణం కట్టుకున్నది అన్నారు. నాలుగు సంవత్సరాల డిగ్రీ పై విద్యార్థులకు, తల్లిదండ్రులకు, లెక్చరర్స్ కి ,అధ్యాపకులకు ఎటువంటి అవగాహన కల్పించకుండా ఎవరి కోసం డిగ్రీ విద్యా విధానంలో ఈ మార్పులు చేస్తున్నారన్నారు. తక్షణమే నాలుగేళ్ల డిగ్రీ విద్యా విధానాన్ని

విరమించుకుని పాత పద్ధతిలోనే మూడేళ్ల డిగ్రీ విద్యా విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టు భర్తీ చేయకుండా వాటి అభివృద్ధికి గ్రాండ్స్ నిధులు, విధులు చేయకుండా జగన్మోహన్ రెడ్డి గారు ఏ విధంగా ప్రభుత్వ విద్యను అభివృద్ధి చేస్తారో సమాధానం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, జిల్లా కోశాధికారి మాధవ్, రాయచోటి నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు లోకేష్, ప్రశాంత్ రైల్వే కోడూర్ నియోజకవర్గ అధ్యక్ష ,కార్యదర్శులు మారయ్య, బాలసుబ్రమణ్యం , ఏఐఎస్ఎఫ్ నాయకులు వినయ్, అభిద్, వెంకట్ కుమార్, గిరిబాబు, బయన్న , విద్యార్థులు పాల్గొన్నారు.

ఆటో బోల్తా

- 14మంది కూలీలకు తీవ్ర గాయాలు- ముగ్గురి పరిస్థితి ఆందోళనకరం

విశాలాంధ్ర- మదనపల్లి : మహిళా కూలీలతో వెళుతున్న ప్రాయనీకుల ఆటో బోల్తా పడి14 మంది మహిళలు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ముగ్గురి కూలీల పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. సోమవారం మదనపల్లి మండలంలోని సిటీఎం రోడ్డు గుడిసివారిపల్లె వద్ద జరిగిన ఘటనపై మదనపల్లి రూరల్ పోలీసులు బాధితుల కుటుంబీకులు కథనం మేరకు..తంబళ్లపల్లి మండలం, చెట్లవారిపల్లి, పరసతోపులకు చెందిన 14 మంది మహిళా కూలీలు అదే ఊరికి చెందిన ఓ బాడుగ ఆటో డ్రైవర్ తో కలసి కూలి పనులకు నిమ్మనపల్లి మండలం, బండ్లపై వద్దకు వచ్చారు. పనులు ముగించుకుని సోమవారం సాయంత్రం, తిరిగి స్వగ్రామానికి అదే ఆటోలో బయలు దేరారు. ఆటో వెళుతుండగా మార్గ మధ్యంలోని మదనపల్లి సిటీఎం రోడ్డు గుడిసి వారిపల్లి వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొని ఆటో ముందు పడ్డాయి. వారిని తప్పించే సమయంలో ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటోలు ప్రయాణం చేస్తున్న 14 మంది తీవ్రంగా గాయపడ్డారు గాయపడ్డ వారిని 108 వాహనం అందుబాటులో లేక పోవడంతో మరో ప్రయాణికుల ఆటోలో క్షతగాత్రులను మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. వారిలో తీవ్రంగా గాయపడ్డ మూగమ్మ అలియాస్ మల్లేశ్వరమ్మ, వెంకటరత్నమ్మ, ఏ మల్లీశ్వరమ్మల పరిస్థితి ఆందోళనకరంగా ఉందని డాక్టర్లు తిరుపతికి రెఫర్ చేశారు . తక్కిన వారంతా జిల్లా ఆస్పత్రిలోనే చికిత్సలు పొందుతున్నారు.

హమాలీ ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర-మదనపల్లి : మదనపల్లి వ్యవసాయం మార్కెట్లోని టమాటా మండిలో అమ్మ దగ్గర చేస్తున్న యువకుడు వ్యాపారులపై కోపంతో ఉరి వేసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. సోమవారం మదనపల్లి చంద్ర కాలనీలో చోటు చేసుకున్న ఘటనపై టూటౌన్ పోలీసులు, బాధితుని కుటుంబకుల కథల మేరకు.. పుంగనూరు మండలంలోని పెంచుపల్లికి చెందిన గోవిందు కొడుకు రాజేంద్రప్రసాద్(25) పెళ్లి చేసుకుని భార్య పిల్లల్ని తీసుకువచ్చి మదనపల్లిలోని చంద్ర కాలనీలో కాపురం ఉంటున్నాడు. స్థానిక టమేటా మార్కెట్ యార్డులోని ఓ మండీలో హమాలీ వర్క్ గా చేస్తున్నాడు. ఈ క్రమంలో మండి యజమాని రాజేంద్రప్రసాద్ కు పని చేసిన డబ్బులు ఇవ్వకుండా వేధిస్తున్నా రని మనస్థాపం చెందాడు. సకాలంలో స్కూలు పిల్లలకు ఫీజులు పుస్తకాలు, ఇంటి అద్దెలు చెల్లించడానికి ఇబ్బందిగా మారడంతో మండే యజమానులు వేధిస్తున్నారని మనస్థాపం చెందాడు. దీంతో జీవితంపై విరక్తి చెంది సోమవారం మండి నుంచి మధ్యాహ్నమే ఇంటికి వచ్చేసి ఇంట్లో వున్న భార్య చీరతో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన భార్య దీప పిల్లలు కేకలు పెట్టడంతో స్థానికులు వచ్చి ఊరి నుంచి తప్పించి రాజేంద్రప్రసాద్ ను చికిత్సల నిమిత్తం హుటాహుటిన మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు అతనికి మెరుగైన వైద్యం అందించి పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో తిరుపతి రుయాకు వెళ్లాలని సూచించారు. ఘటన పై రెండవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో భవన కార్మికుడు దుర్మరణం

-అనాథలైన భార్యాపిల్లలు- అలుముకున్న విషాదం

విశాలాంధ్ర -మదనపల్లి : రోడ్డు ప్రమాదంలో ఓ భవన కార్మికుడు మృత్యువాత పడ్డ విషాదకర సంఘటన సోమవారం మదనపల్లి మండలంలో చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి మదనపల్లి రూరల్ పోలీసులు మృతుని కుటుంబ సభ్యుల కథనం మేరకు..నిమ్మనపల్లి మండలం గార బురుజుకు చెందిన దేవర్ ఇంటి వీరప్ప కుమారుడు డి. శివకుమార్(28) మదనపల్లిలో భవన నిర్మాణ

కార్మికుని పనిచేస్తూ భార్య ఇద్దరు పిల్లల్ని పోషించుకుంటున్నాడు. శివకుమార్ సొంత పనిమీద ద్విచక్ర వాహనంలో సిటీఎం కి వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా మార్గమధ్యంలోని సిటీఎం రోడ్డు గుడిసి వారి పల్లి వద్ద ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనం శివకుమార్ ప్రయాణిస్తున్న బైకును వేగంగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో శివకుమార్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృత్యువాత పడగా ప్రమాదానికి కారణమైన మరో యువకుడు స్వల్పంగా గాయపడి అక్కడి నుంచి పరారయ్యాడు. శివకుమార్ రోడ్డుపై రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతుండగా బ్రతికే ఉన్నాడని స్థానికులు ఓ ఆటోలో వెంటనే మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన ఆసుపత్రి అత్యవసర విభాగం వైద్యులు శివకుమార్ మార్గమధ్యంలోని మృతి చెందాడని నిర్ధారించారు. ఘటన సమాచారం అందుకున్న మదనపల్లి రూరల్ పోలీసులు సంఘటన స్థలం వద్దకు చేరుకుని ప్రమాదాన్ని గల కారణాలపై ఆరా తీసి, మృతదేహానికి పంచినామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రిలో ఉంచారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు. శివకుమార్ మరణ వార్త తెలియగానే సిటిఎంలోని దేవరెంటి శ్రీనివాసులు గారబురుజులోనూ విషాదం అలుముకుంది. శివకుమార్ మృతదేహాన్ని మదనపల్లి టిడిపి మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

ఘనంగా ఆదరణ సేవా సంస్థ ద్వితీయ వార్షికోత్సవం

విశాలాంధ్ర - మైదుకూరు : ఆదరణ సేవా సంస్థ ద్వితీయ వార్షికోత్సవం మైదుకూరు మేధా డిఫెన్స్ అకాడమీ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా పాల్గొన్న కడప జిల్లా స్వచ్ఛంద సంస్థల కన్వీనర్ డాక్టర్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ సేవా చేయడం భగవంతుడు ఇచ్చిన ఒక గొప్ప వరం, కావున సేవ చేయడంలో నీతి నిజాయితీ క్రమశిక్షణ కలిగి ఉండాలని అన్నారు.ఈ సందర్భంగా కడప జిల్లాలో వివిధ ప్రాంతాల్లో నిస్వార్థంగా సేవలందిస్తున్న 60 మంది వారి, వారి సేవలను గుర్తించి "సేవా రత్న" అవార్డుతో పాటు శాలువా తో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మేధా డిఫెన్స్ అకాడమీ ప్రిన్సిపాల్ విజయ భాస్కర్, ప్రముఖ ఆర్ఎంపి వైద్యులు కమాల్ దీన్, ప్రముఖ పారిశ్రామికవేత్త వేములపాటి సూర్యనారాయణ, ఆదరణ సేవా సంస్థ సభ్యులు కిన్నెర ప్రసన్న, నియాజ్. టీం సభ్యులు పాల్గొన్నారు.

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమం.. ప్రభుత్వ సేవలు అందాలనేదే జగనన్న సురక్ష లక్ష్యం

- సర్వీస్ రిక్వెస్ట్ నమోదు చేసిన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా సదరు సేవను అందజేయాలి
- జిల్లాలో జూలై 15లోగా వందశాతం విద్యార్థుల గ్రాస్ ఎన్రోల్మెంట్, జీరో డ్రాప్ఔట్స్ ఉండాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమము, ప్రభుత్వ సేవలు అందాలనేదే జగనన్న సురక్ష కార్యక్రమ లక్ష్యం అని ఈ కార్యక్రమాన్ని పటిష్టవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టరు గిరీష పి.ఎస్ తెలిపారు. సోమవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జగనన్న సురక్ష, విద్యార్థుల గ్రాస్ ఎన్రోల్మెంట్ అంశాలపై జిల్లా అధికారులు ఆర్డీవోలు, మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, టాస్క్ ఫోర్స్ అధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీఓలు, ఇతర మండల అధికారులు, పంచాయతీ సెక్రెటరీలతో కలెక్టరు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హత ఉన్న ఏ ఒక్కరి నోటి నుంచి ప్రభుత్వ పథకాల ఫలాలు అందలేదని మాట రాకూడదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు సేవలు అందించేలా అధికారులు బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. ఇందులో భాగంగా ప్రతి సచివాలయ పరిధిలో ఇంటింటి సర్వే 100% పూర్తి కావాలన్నారు. ఎవరికి ఏ అవసరమో గుర్తించి వారికి సర్వీస్ రిక్వెస్ట్ నమోదు చేయాలని ఒకసారి సర్వీస్ రిక్వెస్ట్ నమోదు చేస్తే తప్పనిసరిగా ఆ సర్వీసుని అందించాలని సూచించారు. జిల్లాలో ఇంకా ఎక్కడైనా వాలంటీర్లు ఇంటింటి సర్వే చేయకుండా ఉంటే సంబంధిత తాసిల్దార్ మరియు ఎంపీడీవోలు వెంటనే సర్వే చేయించి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఒకవేళ వాలంటీర్ పోస్ట్ ఖాళీ ఉంటే మరొకరికి ఇన్చార్జి ఇచ్చి వెంటనే సర్వే చేయించాలని ఆదేశించారు. స్వీకరించిన దరఖాస్తులను జగనన్న సురక్ష శిబిరాలలో పరిష్కరించాలని చెప్పారు. వివిధ కారణాలవల్ల పథకాలు అందకుండా మిగిలిపోయిన వారికి కూడా పథకాలు అందించాలని సదుద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ప్రజా శ్రేయస్సు కోసం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు. అనంతరం సర్వే ప్రగతిపై మండలాల వారీగా సమీక్షించారు. జిల్లాలో జూలై 15లోగా యుద్ధప్రాతిపదికన వందశాతం విద్యార్థుల గ్రాస్ ఎన్రోల్మెంట్ జరగాలని జీరో డ్రాప్ఔట్స్ ఉండాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గత ఏడాది 2022-23 లో ఒకటి నుంచి పదవ తరగతి వరకు 2,56,000 మంది ఎన్రోల్ కాగా, ఈ ఏడాది జూన్ మాసాంతం నాటికి 2,41,000 మంది ఎన్రోల్ కావడం జరిగిందన్నారు. మిగిలిన 12 వేల మంది తరగతి వారీగా ఎన్రోల్మెంట్ పై సంబంధిత మండల ప్రత్యేక అధికారులు, ఎంఈఓలు పాఠశాల వారీగా విచారణ చేసి వారందరినీ పాఠశాలల్లో చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్వాడి ప్లే స్కూల్ నుంచి ఒకటవ తరగతిలోకి, అలాగే ఆరు, ఎనిమిది, తొమ్మిదవ తరగతిలలో పూర్తిగా జాయిన్ అయ్యేలా చర్యలు తీసుకొని జీరో డ్రాప్ అవుట్స్ ఉండేలా చూడాలన్నారు. పదవ తరగతి ఫెయిల్ అయిన వారందరినీ మరలా పదిలో ఎన్రోల్ చేయాలని, ఆ విధంగా చేయడం వల్ల వారికి అమ్మఒడి జగనన్న విద్యా కానుక మధ్యాహ్నం భోజన పథకం తదితరాలు వర్తిస్తాయన్నారు. అనంతరం వివిధ అంశాలలో సమీక్షించి పలు సూచనలు జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వయసు నిండని పిల్లలకు ఓటు నమోదుచేస్తే శిక్షార్హులు

- తీవ్రంగా హెచ్చరించిన నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: కలికిరి వైకాపా నాయకుల ఆగడాలు రోజురోజుకు మితిమీరు తున్నాయని తెలుగుదేశంపార్టీజాతీయప్రధాన కార్యదర్శి,పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ వైకాపానాయకులపై ధ్వజమెత్తారు.రాష్ట్రంలో ప్రతిపక్షాల ఓట్లుగల్లంతు,తొలగిస్తున్నారని వైకాపా నాయకులు ఆరోపణలు ఎదుర్కొంటున్నారని, అంతేకాకుండా మైనార్టీ తీరని 18లోపు ఉన్న పిల్లలకు వాలంటీర్ల సహాయంతో ఓటర్లుగా నమోదు చేసే దొడ్డిదారి కార్యక్రమం చేపడు తున్నట్లు నేడు ఆంధ్ర జ్యోతిలో సోమవారం వచ్చిన కథనంపై నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి స్పందించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గ పరిధిలో మంత్రులు,ఎంపీలు ఎమ్మెల్యేలు వైసీపీ సానుభూతి పరుల కుటుంబాల్లో ఉన్న 15నుండి 18ఏళ్ళలోపు ఉండే పిల్లల ఓట్లు నమోదు కార్యక్రమాన్ని తెరలేపారని కిషోర్ కుమార్ రెడ్డి ఆరోపించారు.ఇలా అక్రమాలకు పాల్పడితే సంబంధిత అధికారులు దీనిపై చర్యలు తీసుకోవాలని లేకుంటే ఎన్నికల సంఘంకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. చిన్నపిల్లలను ఓటర్లు గా నమోదుచేస్తే అది రుజువైతే పిల్లలపై చట్టరీత్యానేరం అంగీకరించ పడుతుందనిఅన్నారు ఒకసారి కేసునమోదుచేస్తే పిల్లలజీవితాలు సర్వనాశనం అవుతాయని ఆయన హెచ్చరించారు.ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్న వైకాపా నాయకులపై పిల్లల తల్లిదండ్రులు వ్యతి రేకించాలని లేదంటే పిల్లల భవిష్యత్తు పాడదానికి తల్లిదండ్రులుకూడా భాగస్వాములు అవుతారని పిల్లల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన వివరించారు.వైకాపా నాయకులు ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోవాల్సివస్తుందని, లేదంటే తహసీల్దార్ కార్యాలయాలు వేలమందితో ముట్టడి స్తామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో కలికిరి మాజీ సర్పంచ్ నల్లారి లక్ష్మీకర రెడ్డి,మాజీ జడ్పీటీసీ నల్లారి చంద్ర మోహన్ రెడ్డి,కలికిరి సర్పంచ్ రెడ్డివారి ప్రతాప్ కుమార్ రెడ్డి,మాజీ సర్పంచ్ మాలతి, మల్ రెడ్డి, యర్రంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ విద్యా విధానం అమలుకు వైవియూ తొలి ప్రాధాన్యత

వైవీయూ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ వెల్లడి

విశాలాంధ్ర-కడప వైవీయూ : జాతీయ విద్యా విధానం అమలులో యోగి వేమన విశ్వవిద్యాలయం సత్వర చర్యలతో ముందుకు వెళ్తోందని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ వెల్లడించారు. సోమవారం ఆయన విశ్వవిద్యాలయ అధ్యాపకులతో సివి రామన్ సెమినార్ హాల్లోని సమావేశ మందిరంలో భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి ప్రణాళిక బోర్డు కాకినాడలోని జేఎన్టీయూ విశ్వవిద్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల ఉపకులపతులతో నిర్వహించిన సమావేశంలో యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ చైర్మన్ ప్రొఫెసర్ జగదీష్ కుమార్ జాతీయ విద్యా విధానం- 2020 చేసిన ప్రసంగాన్ని వినిపించారు. అనంతరం ఉపకులపతి చింతా సుధాకర్ మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం ద్వారా విద్యార్థుల సమగ్ర ప్రగతి సాధ్యమవుతుందన్నారు.

పత్రికలో కథనంపై కిషోర్ మాట్లాడడం విడ్డూరం

- ఎమ్మెల్యే,ఎంపీ పై ఆరోపణలు పద్ధతి కాదు
- ప్రెస్ ది మీట్ లో ఏపిఓఎం డీసియం డైరెక్టర్ హరీష్ రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: ఓపత్రికలో(ఆంధ్రజ్యోతి)వచ్చినకథనంపైకిషోర్ మాట్లాడడం విడ్డురంగా ఉందని,ఎమ్మెల్యే,ఎంపీ పై ఆరోపణలు చేయడం పద్ధతి కాదని సోమవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో జరిగిన ప్రెస్ ది మీట్ లో ఏపి ఎమ్ డీసియం డైరెక్టర్, వైకాపా నాయకులు హరీష్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు ఆ పత్రికలో వచ్చిన కథనం అవాస్తవమని అన్నారు. ముఖ్యంగా ఒక్క నగరి పల్లిలోనే అదనంగా ఎన్ని ఓట్లు ఉన్నాయో బహిరంగగా అందరికి తెలునని,ఇలాగే పీలేరు నియోజకవర్గంలో ఇంకెన్ని టీడీపీ వారు చేస్తున్నారో తెలియదని అన్నారు. నీతికి మారుపేరైనా ఎమ్మెల్యే,ఎంపీ లపై కిషోర్ ఆరోపణలు చేయడం పనిగా పెట్టుకున్నాడని ఆయన అన్నారు.ఆ పత్రిక (ఆంధ్రజ్యోతి) కథనంపై 15 ఏళ్ల నుండి 18ఏళ్ల లోపుఉన్న యువతీ యువకులకురాజంపేట పార్లమెంట్ సభ్యులు వెంకట మిథున్ రెడ్డి పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అనర్హులకు ఓటు నమోదు కార్యక్రమం చేస్తున్నట్లు మాట్లాడడం విడ్డురంగా ఉందనిఅన్నారు.ఎంపీ ఎమ్మెల్లే లను అవమానించడం సబబుకాదని ఆయన హితవు పలికారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ ఏ టి రత్న శేఖర్ రెడ్డి, సర్పంచ్ హబీబ్ బాషా(యంగ్ స్టార్),వైస్ ఎంపీపీ మహిత ఆనంద్,మాజీ సర్పంచ్ హుమయూన్, పీలేరు వైకాపా దండు కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, దొడ్డిపల్లి నారే వెంకట రమణారెడ్డి,లోకానాధ రెడ్డి,కాలనీ చిన్న అమరనాధ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

స్పందన అర్జీలు పెండింగ్‌లో ఉండకూడదు: కలెక్టర్

విశాలాంధ్ర రాయచోటి : ప్రజల్లో సంతృప్తిస్థాయి పెంచే విధంగా స్పందన జగనన్నకు చెబుదాం అర్జీల పరిష్కారం ఉండాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్లోని స్పందన హాలు నందు....ప్రజా ఫిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కలెక్టరుతోపాటు జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ ఓ, సత్యనారాయణ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి జయరాజ్ లు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....స్పందన జగనన్నకు చెబుతాం అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ఎలాంటి సమస్యకైనా నిర్దేశిత గడువులోగా పరిష్కారం ఉండాలన్నారు. స్పందనలో అందిన అర్జీలను నిర్ణీత సమయంలో పరిష్కరించడానికే అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పూర్తిగా పరిశీలించి పారదర్శకంగా విచారణచేసి అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. ఏ అర్జీకూడా రీఓపెనింగ్‌కు ఆస్కారం లేకుండా పరిష్కరింప బడాలన్నారు. స్పందన అర్జీలు ఎట్టిపరిస్థితిలో పెండింగ్‌లో ఉండకూడదని, వచ్చింది వచ్చినట్లు ఏ రోజుకారోజు పరిష్కరించాలన్నారు. జిల్లాలో చేపట్టిన జగనన్న సురక్ష వలింటర్ సర్వే వంద శాతం పూర్తి కావాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సర్వీస్ టోకెన్ జెనరేట్ చేసినవి ఏరోజుకారోజు అప్లోడ్ చేయాలన్నారు. మండల స్పెషల్ ఆఫీసర్లు ఆయా మండలాలలో జరుగుతున్న ఈ కార్యక్రమం అమలుపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి వందశాతం సర్వీస్ రిక్వెస్ట్ లు అప్లోడ్ జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. వంద శాతం సర్వీస్ రిక్వెస్ట్‌లు అప్రూవల్ ఇవ్వలన్నారు. సర్వీస్ రిక్వెస్ట్‌లు అని క్లోజ్ చేయాలన్నారు. అధికారులు సీరియస్ తీసుకొని బాధ్యతగా పూర్తి చేయాలని ఆదేశించారు.

ఇసుక అక్రమ రవాణాకు చర్యలు ఎక్కడ?

వైసీపీ మండల కన్వీనర్ సింగం నీలకంఠారెడ్డి

విశాలాంధ్ర- సిద్ధవటం : సిద్ధవటం మండలం, దేగనవాండ్లపల్లె, టక్కోలి పెన్నానది నుండి రాత్రి పగలు తేడా లేకుండా ప్రతిరోజు ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక అక్రమంగా రవాణా జరుగుతూ, ప్రభుత్వ ఖజానా గండి కొడుతున్నారని ఇసుక అక్రమ వాహనదారులపై సంబంధిత అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని కేవలం రెండు ఎద్దుల బండ్లలో ఇసుక తరలిస్తే వారిపై కొరడా ఝుళిపిస్తున్నారనిన్నారని ట్రాక్టర్లపై ఎందుకు స్పందించడం లేదని సిద్ధవటం వైసిపి మండల కన్వీనర్ సింగం నీలకంఠారెడ్డి ధ్వజమెత్తారు. సిద్ధవటం మండలంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇసుకసురులు అక్రమంగా తోలుకుంటూ వేల రూపాయలు సంపాదిస్తున్నారని కొంతమంది అధికారులు మామూళ్ల మత్తులో ఉన్నారా? అని కలుగుతుందని తెలిపారు. ఇసుక తరలించడంపై రైతుల భూములు కోతకు గురైపోతున్నాయని గ్రామపంచాయతీ లోట్రాక్టర్లు తిరగడం వలన మంచినీటి పైపులు ధ్వంసం అయిపోతున్నాయని,ఆయన అన్నారు.టక్కోలి గ్రామ పంచాయతీలో ఉన్న దిమ్మెల ఫ్యాక్టరీలకు ఇసుక రవాణా జరుగుతుందని అంతేకాకుండా జిల్లా కేంద్రానికి రోజుకు 100 టిప్పులు తరలి పోతు ఉన్నాయని రైతులు వారి సొంత గృహాలకు రెండు ఎద్దుల బండ్లతో ఇసుక తోలుకుంటే రైతుల ఎద్దుల బండ్లకు జరిమానా విధించే అధికారులు జాడ ఎక్కడ ఉందని మండల వైసీపీ కన్వీనర్ సింగం నీలకంఠ రెడ్డి అన్నారు.ఇకనైనా మీ మౌనం వీడి అక్రమ ఇసుక రవాణా జరక్కుండా అడ్డుకట్ట వేయాలని అన్నారు.

గంజాయి మత్తులో ఊగుతున్న యువత-నిద్రపోతున్న అధికారులు



ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు టి ఎల్ వెంకటేష్

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు పట్టణంలో యువత గంజాయి అలవాటు పడి మత్తులో ఊగుతున్నారని అధికారులు మాత్రం నిద్రమత్తులో ఉన్నారని పిస్తుందని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు టిఎల్ వెంకటేష్ అన్నారు. సోమవారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ పీలేరు పట్టణం దినదిన అభివృద్ధి చెందుతున్న సందర్భంగా యువత కూడా ఎక్కువ గా ఉందన్నారు చాలావరకు 16, సంవత్సరాల నుండి 22 సంవత్సరాలలోపు యువకులు గంజాయి, తదితర డ్రగ్స్ మత్తు పదార్థాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్న పరిస్థితి ఉందన్నారు జిల్లాస్థాయి ఉన్నతాధికారులు పత్రికా ప్రకటనలో గంజాయి రహిత జిల్లాగా మన జిల్లాను చేస్తామని చెబుతున్న పట్టణ స్థాయి అధికారులు చోద్యం చూస్తున్నారు అన్నారు. కొన్నిచోట్ల అరకొర దాడులు నిర్వహించిన ఏ మాత్రం లాభం లేకపోయింది అన్నారు ఎన్ని ప్రయత్నాలు చేసినా చాప కింద నీరులా ఈ వ్యాపారం సాగుతూ యువతను నాశనం చేస్తూ తల్లిదండ్రుల ఉసురు పోసుకుంటుందన్నారు వెంటనే అధికారులు నిద్రమత్తు వీడి వీటి స్థావరాలు పై దాడులు చేసి యువతను కాపాడాలన్నారు ఏఐవైఎఫ్ గా ఈనెల రెండవ వారంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు.

అఖిలపక్షం సమావేశంలో నేతల హెచ్చరిక

విశాలాంధ్ర-వేంపల్లె: పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించకపోతే మహోద్యమం తప్పదని అఖిలపక్షం నేతలు ప్రభుత్వాన్ని హెచ్చరించాయి. వేంపల్లెలో సోమవారం కాంగ్రెస్, టీడీపీ, సీపీఐ, ఆమ్ఆద్మీపార్టీ నాయకుల ఆధ్వర్యంలో అఖిలపక్షం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ఎన్నడూ లేని విధంగా వివిధ రకాల పేరిట విద్యుత్ చార్జీలు వసూలు చేయడాన్ని తీవ్రస్థాయిలో వ్యతిరేకించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై గళంవిప్పారు. ఈ సందర్భంగా మీడియా చైర్మన్ తులసిరెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం కూల్చివేతతో పాలన ప్రారంభమైందన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు కూల్చివేతలు, కోతలు, వడ్డింపులు, వాయింపులు చేపడుతూ ప్రజా వ్యతిరేకతకు గురవుతోందన్నారు. ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచమని వాగ్దానం చేసి తీరా అధికారం చేపట్టిన తర్వాత ఈ నాలుగేళ్ల పాలనలో సుమారు 7సార్లు విద్యుత్ చార్జీలను పెంచి పేద, సామాన్య, మధ్య తరగతి ప్రజల నుంచి ముక్కు పిండి వసూలు చేయడం దారుణమన్నారు. సమావేశంలో ఆప్ నాయకులు ప్రభుత్వ తీరును ఎండగట్టారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడే బీజేపీ, వైసీపీ ప్రభుత్వాలను గద్దె దింపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ, కాంగ్రెస్, సీపీఐ, ఆప్ నాయకులు పాల్గొన్నారు.

కేఎస్ఆర్ఎంలో డిజిటల్ ఎడ్యుకేషన్ పై ఉపాధ్యాయులకు సాంకేతిక శిక్షణ



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రాథమిక విద్యా రంగంలో బోధన, అభ్యసనంపై స్కూల్ ఎడ్యుకేషన్ విభాగం, గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధునిక సాంకేతిక బోధన పద్ధతులు, అభ్యసనం పై జిల్లా స్థాయి కార్యక్రమాన్ని నేడు కడప నగర శివారులోని కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నారాయణ ఎమ్ఈఓ (కడప) విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మన పిల్లలు పోటీపడేలా ఇంటర్ ఆక్టివ్ ఫ్లాట్ ప్యానెల్, స్మార్ట్ టీవి ద్వార బైజూస్ సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగు పరిచేందుకు ఉపయోగపడుతుందని ఎందరో పేద విద్యార్థులకు ఉపయుక్తం అని, ఈ శిక్షణా తరగతులు జులై 3 న ప్రారంభమై 15 వ తేదీ వరకు నిర్వహణ కాలంలో 1400 మంది ప్రభుత్వ టీచర్లు లబ్ది పొందుతారనీ, ఇందులో భాగంగా మొదటి రోజున 12 మండలాల నుంచి 240 మందికి బి.వీర శంకర్, మమత, విశ్వనాథ్, సాయి తేజ, సునీల్ అధ్యాపకుల ద్వారా,ట్రైనింగ్ ఇచ్చారని ఈ శిక్షణా కాలంలో ప్రభుత్వ స్కూల్ టీచర్లకు కళాశాల ఇంజినీరింగ్ అధ్యాపకుల ద్వారా తర్ఫీదు ఇవ్వనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వివిఎస్ మూర్తి, ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ వి వెంకట రమణ, అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాటా మహా సభల్లో ఎస్‌డీహెచ్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ చక్రవర్తి రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అమెరికా దేశంలోని డల్లాస్‌లో గత నెల 30, ఈ నెల 1,2 తేదీలలో జరిగిన 'నాటా' మహాసభలలో తిరుపతికి చెందిన ప్రముఖ విద్యా సంస్థలైన ఎస్‌డిహెచ్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ డివిఎస్ చక్రవర్తి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉత్తర అమెరికా తెలుగు అసోసియేషన్ (నాటా) ఆధ్వర్యంలో జరిగిన ఈ మహాసభలకు ఆంధ్ర ప్రదేశ్ లోని విద్యాసంస్థలకు చెందిన ఎస్‌డిహెచ్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ చక్రవర్తి రెడ్డికి మాత్రమే ఆహ్వానం అందింది. ఆయన మూడు రోజుల పాటు జరిగిన మహాసభలలో రాష్ట్రంలో అమలు చేస్తున్న నూతన విద్యా విధానం, నూతన విద్యాసంస్కరణలు, సంక్షేమ పథకాల అమలుపై సుదీర్ఘంగా ప్రసంగించారు. ఈయన సుదీర్ఘ ప్రసంగంతో నార్త్ అమెరికా అసోసియేషన్ ప్రతినిధులు చక్రవర్తి రెడ్డిని ప్రశంసలతో ముంచెత్తారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించారు. నార్త్ అమెరికా తెలుగు అసోసియేషన్ ఫౌండర్ ప్రేమ సాగర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ శరత్ మందపాటిలతో పాటు నాటా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఏడవరోజుకు 'ఇంటింటికీ నల్లారి'

- అమ్మవడి పథకాన్ని అమ్మకుమోసం పథకంగా మార్చిన జగన్‌మోహన్ రెడ్డి
- ఆకాశాన్ని అంటుతున్న నిత్యావసర వస్తువుల ధరలు
- పలురకాల పన్నులతో ప్రజలపై పెనుభారం
- ఇంటింటికి నల్లారికార్యక్రమంలో వేగంపెంచిన కిషోర్ కుమార్ రెడ్డి
- రోజురోజుకు పెరుగుతున్న జనాదరణ

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు నియోజకవర్గంలోని కలికిరి అమ్మవడి పథకాన్ని అమ్మకు మోసం చేసే పథకంగా మార్చిన జగన్మోహన్ రెడ్డి మోసాన్ని చూశాకే,మోసపోయిన తల్లులకు న్యాయం చేసేందుకు తెలుగు దేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్షనేత నారా చంద్రబాబు నాయుడు, ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి 15వేలు చొప్పున స్పష్టమైన హామీ ఇచ్చి మ్యానిఫెస్టోలో పెట్టడం జరిగిందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ రెడ్డి తెలిపారు.ఆయన సోమవారం కలికిరి పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ,ఇంటిటికి నల్లారి కార్యక్రమంలో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక సమస్యలు ప్రజలకు కరపత్రాలు పంచుతూ వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ప్రతిబిడ్డకు 15వేలు చొప్పున ఇద్దరుఉంటే 30వేలు ఇస్తానన్న హామీ నేడు ఏమైందని ప్రశ్నించారు.అధికారంలోకి రాగానే ఒక్కరికి మాత్రమే ఇస్తానని మోసంచేసి అందులోకూడా స్కూల్ మెయింటినెన్స్ వెయ్యి రూపాయలు, టాయిలెట్ మెయింటినెన్స్ కు వెయ్యి రూపాయలు రెండువేలు ఎగ్గొడుతూ 13వేలుమాత్రమే ఇస్తున్నారని మహిళలకు వివరించారు.రాష్ట్రంలో పాఠశాలలకు వెళ్లే 84లక్షలు విద్యార్థినీ విద్యార్థులు ఉండగా మేనమామగా మేలు చేస్తానని అందులో 42లక్షలు మందికి మాత్రమే ఇస్తున్నారని అన్నారు.అంతే కాకుండా అటన్నెన్స్,విద్యుత్ బిల్లులు ఆసరాగా చేసుకుని పలు రకాల ఆంక్షలతో అనేకమంది తల్లులకు అమ్మవడి పథకానికి ఆంక్షలసుడి కింద అనర్హులుగా చూస్తున్నారని బటన్ రెడ్డిపై మండి పడ్డారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే దగా పడ్డ తల్లులకు న్యాయం చేసే విధంగా చర్యలు చేపడతామని కిషోర్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు.రాష్ట్రంలో నిత్యావసర వస్తువులు,పెట్రోల్,డీజిల్ ధరలు భారతదేశం, ఆంధ్ర రాష్ట్రంలోనే అమాంతంగా పెంచి ప్రజలపై పెను భారం మోపి బాదుడే బాదుడుతో జేబీలు ఖాళీచేసే కార్యక్రమం చేపట్టి పేదోడి నడ్డి విరుస్తున్నారని అన్నారు.అంతే కాకుండా విద్యుత్,

రవాణా, చార్జీలు పెంచుతూ, చెత్తమీద పన్ను, ఆస్తిమీద పలురకాల పన్నులతో ప్రజల సొమ్ము కాజేస్తున్నారనిఅన్నారు. టిడిపి జాతీయనేత నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా ఇంటిం టికి నల్లారి కార్యక్రమంలో వేగాన్ని పెంచారు. అక్రమంలోనే రోజురోజుకు జనాదరణ పెరుగు తుండడంతో నియోజకవర్గంలో ఆయన కార్యక్రమాలు సంచల నంగా మారనున్నాయి. ఈకార్యక్రమంలో కలికిరి మాజీ సర్పంచ్ నల్లారి లక్ష్మీకర రెడ్డి,మాజీ జడ్పీటీసీ నల్లారి చంద్ర మోహన్ రెడ్డి,కలికిరి సర్పంచ్ రెడ్డివారి ప్రతాప్ కుమార్ రెడ్డి,మాజీ సర్పంచ్ మాలతి, మల్ రెడ్డి, యర్రంరెడ్డి,మాజీ ఎంపీపి నాగభూషణం రెడ్డి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మహేంద్ర రెడ్డి, మండల అధ్యక్షులు నిజాముద్దీన్, గుండ్లూరు భాస్కరరెడ్డి, వెంకట నారాయణ రెడ్డి,సూరి,మధుసూదన్ రెడ్డి, అవినాష్ రెడ్డి,రెడ్డెప్పరెడ్డి, సూరి,మురళి నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు అగస్త్రీశ్వర, మైనార్టీ మండల అధ్యక్షులు మహల్ మున్వర్, మండల మైనార్టీ ఉపాధ్యక్షులు వైజాగ్ బాషా,సనావుల్లా, సైఫుల్లా,గడి గ్రామ మాజీ సర్పంచ్ షర్ఫుద్దీన్,(అల్లా భకష్,7వవార్డు మెంబర్,)మునాఫ్, జనార్ధన్ గౌడ్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు వర్మ, మాజీ కోఆప్షన్ మెంబర్ అఫ్రోజ్,టీడీపీ నాయకులు కార్యకర్తలు, నల్లారి అభిమానులు, అనుబంధ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి మేనిఫెస్టోతో జగన్‌కు వెన్నులో వణుకు

- మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: తెలుగుదేశం పార్టీ మహానాడులో ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వెన్నులో వణుకు పుడుతుందని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో భవిష్యత్తుకు గ్యారెంటీ రాష్ట్రానికి ఇదేమి కర్మ కార్యక్రమాన్ని సోమవారం నాడు తెలుగుదేశం పార్టీ శ్రేణుల తో కలసి చిన్నమండెం మెయిన్ రోడ్డు, హరిజనవాడ, బలిజపల్లె, బస్ స్టాండ్ వరకు ఉత్సాహంగా నిర్వహించారు . ఈ సందర్భంగా రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో దోస్కో దాచుకో అన్న రీతిలో పాలన సాగుతుందని రమేష్ కుమార్ రెడ్డి విమర్శించారు ఇసుక మద్యమం రేషన్ బియ్యం అక్రమ రవాణా వైసీపీ నాయకులకు కనుసన్నల్లో సాగుతుందని ఆరోపించారు. ఒక్క ఛాన్స్ అంటూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం భ్రష్టు బట్టి పోవడమే కాకుండా రాష్ట్ర అభివృద్ధి 50 ఏళ్లు వెనక్కు వెళ్లిపోయిందని అన్నారు. ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం గడిచిన నాలుగు సంవత్సరాలలో రాష్ట్రంలో కొనసాగిస్తున్న అవినీతి, అరాచక, నియంతృత్వ పాలన గురించి ప్రజలకు వివరించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. సామాన్యులు ప్రతినిత్యం ఉపయోగించే నిత్యవసర సరుకులతో పాటు పెట్రోల్ డీజిల్ విద్యుత్తు ఆర్టీసీ చార్జీలు గ్యాస్ ధరలు విపరీతంగా పెంచేయడమే కాకుండా మున్సిపాలిటీ పరిధిలో చెత్త పన్ను, ఇంటి పన్ను, నీటి పన్ను ఇలా రకరకాల పన్నులు వసూలు చేస్తూ సామాన్యుల నడ్డి విరుస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో పేదల సొంతింటి కలగానే మిగిలిపోతుందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలు ఇండ్లు నిర్మిస్తున్నామని



వైసిపి ప్రభుత్వం ఒకపక్క గొప్పలు చెప్పు కుంటున్నప్పటికీ జగనన్న కాలనీల పేరుతో నివాసానికి పనికి రాని ప్రాంతాలలో అధికారులు ఇంటి పట్టాలిస్తే లబ్ధిదారులు అక్కడ ఇల్లు ఎలా కట్టుకుంటారో ప్రభుత్వమే చెప్పాలన్నారు. ఇటుకలు, సిమెంటు, కడ్డీలు, కంకర ఇలా ఇండ్లకు ఉపయోగించే ప్రతి వస్తువు ధరలు ఆకాశంలో ఉండడంతో సామాన్యులు ఇల్లు కట్టుకునే పరిస్థితులు రాష్ట్రంలో ఎక్కడ కనిపించడం లేదన్నారు. ఈ ప్రభుత్వానికి ఓటు ఎందుకు వేశాం రా దేవుడా అంటూ రాష్ట్ర ప్రజలు తమ బాధలను బయటకు చెప్పుకోలేక అల్లాడుతున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర విభజన అనంతరం అమరావతి రాజధాని నిర్మాణం చేపట్టడమే కాకుండా పోలవరం ప్రాజెక్టును పరుగులు తీయించిన చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి అయితే పోలవరం, అమరావతి పూర్తి కావడమే కాకుండా రాష్ట్ర పాలన సుభిక్షంగా ఉంటుందని ఆయన ఆకాంక్షించారు. ఇప్పటికే ప్రజలు వైసిపి పాలనతో విసిగిపోయి ఉన్నారని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో లో మండల అధ్యక్షులు బెల్లం నరసింహ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నాగభూషణం, మల్ రెడ్డి, టి .వేణుగోపాల్, క్రిష్ణా రెడ్డి, బాబు, రామూర్తి, చంద్ర, సురేంద్ర, రామాంజులు, రామయ్య, కొండయ్య, రమణయ్య, ,యూనిట్ ఇంచార్జ్ లు, చెన్నకృష్ణ రెడ్డి, దేవగోపాల్ నాయుడు, బాసిత్ ఖాన్,మాజీ మండల అధ్యక్షులు వెంకటాద్రి , మండల బీసీ సెల్ అధ్యక్షులు కొల్లు శివయ్య,సాయి కుమార్, మల్ రెడ్డి , వెంకటాద్రి, సాంబ శివయ్య, జావిద్ ,మాజీ సర్పంచ్ చెన్నకృష్ణ రెడ్డి, మాజీ ఎంపీటీసి ప్రతాప్ నాయుడు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.